# వశిష్ఠుల వారి సందేశాలు



రచన :

బ్రహ్మర్షి

**తటవర్తి వీరరాఘవరావు**

# వశిష్ఠుల వారి సందేశాలు




**రచన & ప్రచురణ: బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు, B.Sc.,**



మొదటి ముద్రణ : జూన్, 2026

ప్రతులు : 1,000

**వెల : రూ. 70/-**

**పుస్తకముల కొరకు :-**

**తటవర్తి వీరరాఘవరావు,**

**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**

**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) ఆత్మ పరిణామక్రమం | - | రూ.70/- |
| 11) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 12) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 13) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 14) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 15) పంచకోశాలు | - | రూ.60/- |
| 16) మనస్సు యొక్క స్థితులు | - | రూ.60/- |
| 17) ధార్మిక జీవితం అంటే? | - | రూ.60/- |
| 18) జీవితం ధన్యం చేసుకోవాలంటే? | - | రూ.60/- |
| 19) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 20) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 21) చిత్తం శాంతిగా వుండాలంటే? | - | రూ.50/- |
| 22) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |
| 23) జీవితంలో విజయం సాధించాలంటే? | - | రూ.40/- |

**తటపర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**
**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**
**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|

## ::1::

## "ఆత్మజ్ఞాని కర్మ అంటే ఏమిటి అకర్మ అంటే ఏమిటో తెలుసుకొని కర్మనే ఆచరిస్తాడు".

వశిష్టుల వారు ఏం చెప్పారంటే? ఆత్మజ్ఞాని కర్మ అంటే ఏమిటి? ఆకర్మ అంటే ఏమిటో తెలుసుకొని కర్మనే ఆచరిస్తాడు అని చెప్పారు. అంటే ఏది కర్మ? ఏది అకర్మ? అన్నది ముందు తెలుసుకోవాలి.

ఈ విషయం భగవద్గీతలో కూడా చెప్పబడింది.

**శ్లో॥ కిం కర్మ కి మకర్మేతి కవయోవ్యత్ర మోహితాః ।**
**తత్తే కర్మ ప్రవక్ష్యామి య జ్ఞాత్వా మోక్షసే శుభాత్ ॥ (భ.గీ.4-16)**

తా: కర్మ అంటే ఏమిటో, ఆకర్మ అంటే ఏమిటో తెలియక విద్వాంసులు కూడా భ్రాంతి చెందుతున్నారు. కాబట్టి కర్మాకర్మములను తెలుసుకుని దుఃఖకరమైన అజ్ఞానము నుండి విముక్తుడు కావడానికి కర్మ అంటే ఏమిటో తెలుసుకో.

ముందు కర్మ అంటే ఫలితం ఇచ్చే కర్మ, అకర్మ అంటే ఫలితం ఇవ్వని కర్మ అని తెలుసుకోవాలి.

పండితులు అలాగే కొంతమంది గురువులు, ఏమంటారంటే? మీరు చేసే పుణ్య కర్మలే లాభం కలిగిస్తాయి అవే అసలైన కర్మలు. అందుచేత పుణ్యాలు చేయండి అని చెపుతారు.

కానీ పుణ్య కర్మల ద్వారా సంపాదించిన పుణ్యం కూడా శాశ్వతం కాదు, అందుచేత 'అకర్మ' క్రిందే లెక్క! అంటే పుణ్యకర్మ కూడా ఫలితం ఇవ్వని కర్మ కిందే లెక్కలోకి వస్తుంది అని యోగులు అన్నారు.

లాహిరి మహాశయులు గారు ఏం చెప్పారంటే? కర్మ గురించి పండితులు కూడా భ్రాంతి చేందుతున్నారు అంటే పండితులు పుణ్యకర్మనే కర్మ అని అనుకుంటారు.

కానీ యోగులు, పండితులు భావించే 'పుణ్య కర్మని' 'అకర్మగా' భావిస్తారు. కారణం పుణ్యం తాత్కాలిక ఫలితం ఇస్తుంది, కానీ శాశ్వత ఫలితం ఇచ్చే 'ఆత్మ కర్మనే' కర్మగా భావిస్తారు.

అందుచేత 'ఆత్మ కర్మలు' చెయ్యండి అని యోగులు చెప్పడం జరిగింది.

మరి పండితులు భావించేటువంటి పుణ్య కర్మ అకర్మ ఎందుకు అవుతుంది? అన్నది తెలుసుకుందాం. చూడండి మీరు పుణ్యం చేశారు, ఏమవుతుంది? మరుజన్మలో భోగం వస్తుంది.

అంటే ఈ జన్మలో మీరు అన్నదానం చేశారు. దాని ఫలితంగా మరు జన్మలో మీరు అన్నానికి లోటు లేకుండా జీవిస్తారు. అంటే ఆ కర్మ ఫలితం ఖర్చు అయిపోతుంది. అందుచేత ఇంకో జన్మ వచ్చేసరికి మీకు ఫలితం ఏమీ ఉండదు. అంటే పుణ్యం వల్ల వచ్చిన ఫలితం తాత్కాలికమే కాని శాశ్వతం కాదు. అందుకే యోగులు పుణ్యకర్మ అకర్మ క్రిందే లెక్కిస్తారు. కాని యోగులు ఆత్మ కర్మనే కర్మ క్రింద లెక్కిస్తారు .

అందుకే యోగులని గొప్పవారు అంటారు. శ్రీ కృష్ణుడు కూడా అర్జునుడిని యోగి అవ్వమన్నాడు. మన పత్రి గారు యోగి కాదు, ఆయన యోగీశ్వరుడు. ఓ కృష్ణుడు, ఓ బుద్ధుడు, శంకరాచార్యులు, ఓ జీసస్‌లా, మహమ్మద్‌లా ఆయన యోగీశ్వరుడు.

అందుచేత ఆత్మ కర్మే అసలైన కర్మ అని తెలుసుకోవాలి. ఇంకా అర్థం కావాలంటే దేహ లాభాల కోసం చేసేది పుణ్య కర్మ, ఆత్మ లాభం కోసం అంటే ఆత్మ ఉన్నతి కోసం చేసేది 'కర్మ' అని తెలుసుకోవాలి.

ఇక్కడ దేహము అశాశ్వతము కానీ ఆత్మ శాశ్వతం. అశాశ్వతమైన దేహం కోసం చేసినటువంటి కర్మ వల్ల వచ్చిన ఫలితం దేహంతో పాటు

పోతుంది. కానీ ఆత్మ శాశ్వతం కాబట్టి ఏ కర్మ అయితే ఆత్మ లాభం కోసం చేస్తారో అదే శాశ్వతమైన ఫలితాన్ని ఇస్తుంది.

ఆత్మకర్మ వల్లే ఆత్మ ఉన్నతి పొందుతుంది. అందుచేత అత్మ కర్మే శాశ్వత ఫలితం ఇస్తుంది.

నా విషయానికి వస్తే మొట్టమొదట పత్రి గారు పరిచయం అయినప్పుడు భీమవరం రాగానే నేను చేసే పుణ్య కార్యాలు అన్నీ చూపించాను. చూపిస్తే ఆయన చాలా నిర్లిప్తంగా ఉన్నారు, దాని మీద అసలు ఆసక్తి చూపించ లేదు. ఇవేమి సేవలు అన్నట్టుగా ఆయన మొహాన్ని బట్టి అనిపించింది.

అప్పుడు అర్థం కాలేదు కానీ తర్వాత ఇవన్నీ దేహ కర్మలే ఒక మందిరం కట్టించడం, హోమియోపతి హాస్పిటల్ పెట్టడం, లేడీస్‌కి ట్రైనింగ్ సెంటర్ పెట్టడం ఇవన్నీ ఏం పెద్ద విశేషమైనవి కాదు అన్నట్టుగా ఆయన ప్రవర్తన కనిపించింది. తర్వాత అర్థమైంది అవేమి లాభం లేదు, అవి దేహ కర్మలే అని. ఎందుచేతనంటే వైద్యం చేయిస్తే దేహ కర్మ, అది కాదు చేయవలసింది, ఆత్మకు లాభించేవి చేయాలి అని ఆయన ఆ రకంగా ప్రవర్తించడానికి కారణం అని తర్వాత నేను తెలుసుకోగలిగాను. అప్పటి నుంచి అవన్నీ మూసేసి ఆత్మకు లాభం కలిగించేటు వంటి మూడు రోజుల ఈ ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం భీమవరంలో నేను మొదలు పెట్టడం జరిగింది. కారణం ఆత్మ కర్మే అసలైన కర్మ కాబట్టి. మరి ఆత్మకు సంబంధించింది ఏది అంటే ధ్యానం, ధ్యాన సంబంధ మైనటువంటి సేవా కార్యక్రమాల్లోపాల్గొనటం. ఎన్నిటిలో పాల్గొన్నా అవన్నీ ఆత్మకు లాభించేవే. ఆత్మ అని అవగాహన కలిగిన వాళ్ళు కచ్చితంగా ఆత్మకు లాభించే పనులే చేస్తారు.

ధ్యానం కానీ, ధ్యాన ప్రచారం కానీ, జ్ఞాన బోధ కానీ, లేకపోతే ఈ ఆత్మ సంబంధమై నటువంటి ఈ యజ్ఞాలు కానీ, ఈ పిఎంసి గాని ఇటువంటి

వాటిలో పాల్గొన్నట్లయితే ఎంత పాల్గొన్నా దానికి సంబంధించి నటువంటి ఫలితం ఆత్మకు లాభం కలిగిస్తుంది. అవే అసలైన కర్మలు అని చెప్పి మరి వశిష్టుల వారు చెప్పినా, కృష్ణుల వారు చెప్పిన అదే చెప్పడం జరిగింది.

వశిష్టుల వారు ఏమన్నారంటే ఆత్మజ్ఞాని కర్మ అంటే ఏమిటి? అకర్మ అంటే ఏమిటో? తెలుసుకొని 'కర్మ'నే ఆచరిస్తారు. అంటే ఆత్మ కర్మనే ఆచరిస్తారు అన్నారు. పత్రి గారు కూడా ఓ సందర్భంగా **"మీరు పాపాలు చేస్తే నరకానికి వెళ్తారు. పుణ్యాలు చేస్తే స్వర్గానికి వెళ్తారు, ధ్యానం చేస్తే మోక్షాన్ని పొందుతారు"** అన్నారు. గుర్తుపెట్టుకోండి పాపాలు చేస్తే నరకానికి వెళ్తారు, పుణ్యాలు చేస్తే స్వర్గానికి వెళ్తారు, కానీ నరకానికి వెళ్ళినా ఉపయోగం లేదు దుఃఖమే అలాగే స్వర్గానికి వెళ్ళినా భోగమే కానీ మోక్షం రాదు.

పుణ్యం చేస్తే స్వర్గం లభించింది, అక్కడ కొన్నాళ్ళు అనుభవిస్తారు. ఆ పుణ్యం అయిపోతే మరలా భూమి మీదకి రావాలి. గీతలో చెప్పారు కదా! "క్షీణే పుణ్యే మర్త్య లోకం విశంతి" అని. పుణ్యం క్షీణించిన తర్వాత మానవ లోకానికి మళ్ళా రావాల్సి వస్తుంది. మళ్ళీ మామూలే! సంపాదించింది అయిపోతుంది. ఏమిటి ఉపయోగం? మళ్ళీ భూమి మీదకి వస్తే తప్పులు చేయొచ్చు, పాపాలు చేయొచ్చు ఎక్కడ పుడతారో, ఎలాంటి చోట పుడతారో తెలియదు. మీ చుట్టూ ఉండే జనం ఎలా ఉంటారో తెలియదు. వచ్చిన తర్వాత అన్ని మర్చిపోయి, అందరిలో కలిసిపోయి చేయకూడని పనులు చేస్తే మళ్ళీ వెనక్కి వెళ్తారు.

కానీ ఎప్పుడైతే మోక్షం పొందుతారో ఇంక భూమి మీదకి రారు, ఎవరికైనా అదే కావాల్సింది. అందుచేత "అకర్మలు" కాదు, "కర్మలే" చేయాలి. అందుచేత పుణ్య కర్మలు కూడా కర్మలే అన్న సంగతి తెలుసుకోండి. ఇది గీతలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

## ::2::

## "ఆత్మజ్ఞాని కర్మలో అకర్మత్వాన్ని అకర్మలో కర్మత్వాన్ని చూస్తూ శాంతంగా సుఖపూర్వకంగా ఉంటాడు".

ఆత్మజ్ఞాని " కర్మలో అకర్మత్వాన్ని, అకర్మలో కర్మత్వాన్ని చూస్తూ శాంతంగా, సుఖ పూర్వకంగా ఉంటాడు " అని వశిష్టులవారు చెప్పడం జరిగింది. ఈ విషయం భగవద్గీతలో కూడా ఇవ్వబడింది.

**శ్లో॥ కర్మణ్య కర్మణియ: వశ్యేద కర్మణి చకర్మ య:**
**న బుద్ధిమాన్ మనుష్యేషు న యుక్తః కృత్స్నా కర్మకృత్!!**

**(భ.గీ.4-18)**

తా: ఎవడు కర్మయందు ఆకర్మను, ఆకర్మమునందు కర్మను చూస్తాడో వాడే మానవులందరిలో బుద్ధిమంతుడు! వాడే యోగి అవుతున్నాడు! సకల కర్మలు ఆచరించినవాడు అవుతున్నాడు.

ఇక్కడ 'కర్మలో అకర్మ', 'అకర్మలో కర్మ' అంటే ఏమిటి? అన్నది తెలుసుకుందాం. ఎవరైనాసరే గుర్తుపెట్టుకోండి, "చేసిన కర్మ కంటే కూడా వాడు ఆ.. కర్మ చేయడానికి వాడి 'భావం' ఏమిటి అన్నదానికి ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. ఇది బాగా బాగా తెలుసుకోవాలి. కర్మ చేసినా దానికి పెద్ద ప్రాధాన్యం ఉండదు. ఆ.. కర్మ చేయడానికి వాడి 'భావమే' ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. అందుచేత భావాన్ని బట్టి ఫలితం ఉంటుంది కానీ కర్మను బట్టి ఫలితం ఉండదు.

ఉదాహరణ :- ఇద్దరు యోగులు కలిసి ప్రయాణం చేస్తున్నారు. చేస్తూ ఉంటే వారికి దారిలో ఒక వాగు అడ్డం వచ్చింది. వారు ఆ వాగుని దాటుదామని వాగులో దిగుతూ ఉంటే, ఆ వాగు ఒడ్డునే ఒక యవ్వనంలో ఉన్న స్త్రీ నిలబడింది, వాగు దాటలేక ఇబ్బంది పడుతుంది. ఈ యోగుల్ని చూసి ఆవిడ వాళ్ళని బ్రతిమాలింది, మీరు ఏదో రకంగా నన్ను ఈ వాగు

దాటించండి అని. అప్పుడు ఆ ఇద్దరిలో ఒక యోగి  ఆవిడను ఎత్తుకొని ఆ వాగుని దాటించాడు.

ఆమెను అక్కడే వదిలి పెట్టి, మళ్ళీ ఇద్దరు వారి ప్రయాణం వారు కొనసాగించారు. కొంత దూరం వెళ్ళే సరికి రెండో యోగి  ఏమన్నాడంటే? నాయనా మనము సన్యాసులం, అన్నీ వదిలేసాం. మరి నువ్వు ఆ స్త్రీని ముట్టుకొని అపచారం చేశావు, ఈ విషయం గురువుగారు తెలిస్తే ఏమంటారు? ఇలాంటి పని చేశావు అని  అన్నాడు.

అప్పుడు ఎవరైతే స్త్రీని దాటించాడో వాడు అదేంటి నేను ఆవిడ్ని అక్కడే వదిలేసానే నువ్వు ఇంకా మొసుకొని వస్తున్నావా? అని ఆశ్చర్యంతో అన్నాడు. నేనేమో ఆమెని అక్కడే వదిలేస్తే నువ్వు ఇంకా మోసుకొస్తున్నావా? అన్నాడు.

అంటే దీని అర్థం ఎవడైతే ఆ స్త్రీని ఎత్తుకుని ఏరు దాటించాడో! వాడి భావం ఏమిటంటే? ఆవిడకి సాయం చేయాలని ఆవిడ్ని ముట్టుకున్నాడు, కాని నిజంగా ఇంకో ఉద్దేశం వాడిలో లేదు.  అందుకే ఆ పని అయిపోయిన వెంటనే ఆవిడ్ని అక్కడే వదిలేసాడు.

కానీ రెండో వాడు ఆవిడ్ని ముట్టుకోలేదు కానీ ఎంతసేపు ఆవిడ గురించే ఆలోచిస్తూ ఉన్నాడు. రెండు కిలోమీటర్ల దూరం వచ్చినా, ఆ భావంలోనే ఉన్నాడు.

అందుచేత " ఇక్కడ ఆవిడను ఎత్తుకుని కర్మ  చేసినవాడు కర్మ చేయని వాడయ్యాడు, అసలు ముట్టుకోనివాడు అంటే కర్మ చేయనివాడు కర్మ చేసిన వాడయ్యాడు."

"అకర్మలో కర్మ", అంటే కర్మ చేయలేదు కానీ 'కర్మ' చేసిన వాడయ్యాడు, "కర్మలో అకర్మ" అంటే 'కర్మ' చేశాడు కానీ వీడు కర్మ చేయని వాడయ్యాడు.

దీనిని బట్టి ఎవరికైనా భావం పవిత్రంగా ఉండాలి, శుద్ధంగా ఉండాలి అని అర్థమవుతుంది. మరి భావం శుద్ధంగా వుండాలంటే? మనస్సు శుద్ధంగా ఉండాలి. కానీ మనసు మలినంగా ఉంటే భావం అపవిత్రంగా ఉంటుంది.

అందుచేత ధ్యానంలో మీ మనసు శుద్ధమైందా! లేదా! అన్నది చాలా ముఖ్యం.

అలా ఉండాలి అంటే తీవ్ర ధ్యాన సాధన చేయాలి. తీవ్ర సాధన అంటే గంటలు గంటలు ధ్యానంలో కూర్చోవడం కాదు, గంటలు గంటలు ధ్యాన స్థితిలో ఉండాలి, అంటే ఆలోచనలు లేని స్థితిలో ఉండాలి. మరి అంత సాధన చేసినట్లయితే కచ్చితంగా మనసు శుద్ధమవుతుంది.

ఎవరైతే మనసుని శుద్ధి చేసుకుని పవిత్రం చేసుకుంటారో! వారు పవిత్ర భావంతో ఉంటారు, చేసే పనులన్నీ లాభిస్తాయే కానీ, ఏమి నష్టం కలిగించవు.

**ఇంకొక కథ తెలుసుకుందాం**

ఇద్దరు స్నేహితులు ఒక ఏరుకి చెరో ప్రక్క ఉండి సాధన చేసుకుంటు న్నారు. అందులో ఒకడు సంసారి, ఇంకొకడు బ్రహ్మచారి. ఈ సంసారికి భార్య ఉంది, కాబట్టి వాడికి రోజు ఆవిడ వంట చేసి పెట్టేది. అలా ఆహారం తీసుకుని వాడు సాధన కొనసాగిస్తున్నాడు.

మరి వాడి స్నేహితుడికి వివాహం కాలేదు, బ్రహ్మచారి కాబట్టి వాడికి ఈవిడే రోజూ భోజనం పట్టుకెళ్ళేది. ఒక రోజు ఆ ఏరుకి వరదలు వచ్చాయి, నీళ్ళు నిండా పారుతున్నాయి. అందుచేత ఆమె భర్తను అడిగింది ఏమండీ మీ స్నేహితుడికి నేను భోజనం పట్టు కెళ్దాం అంటే నది ఇలా ఉంది ఎలాగా? అంది.

అప్పుడు భర్త నువ్వు ఆ ఏరు దగ్గరికి వెళ్ళి 'సదా బ్రహ్మచారి' దారి ఇమ్మన్నాడు అని అడుగు, ఆ ఏరు నీకు దారి ఇస్తుంది అన్నాడు. ఆవిడ

ఆయన చెప్పినట్టు నది దగ్గరకు వెళ్ళి 'సదా బ్రహ్మచారి' దారి ఇవ్వమన్నాడు అనగానే వెంటనే ఆ ఏరు రెండుగా చీలిపోయి ఆవిడకి దారి ఇచ్చింది. ఆవిడ అవతల ఒడ్డుకి వెళ్ళి రెండో స్నేహితుడికి భోజనం ఇచ్చింది. తిరిగి వద్దామని చూస్తే మళ్ళీ నది మామూలుగా ప్రవహిస్తుంది. అప్పుడు ఆమె ఏమండీ నేను వెళ్దామంటే ఏరు ఇలా పారుతుంది ఎలాగ? అంది.

అప్పుడు ఆయన ఏమన్నాడంటే నువ్వు ఏరు దగ్గరికి వెళ్ళి 'నిత్యోపాసకుడు' దారి ఇమ్మన్నాడు అని అడుగు అని ఆవిడకి చెప్పాడు. అప్పుడు ఆవిడ నది దగ్గరికి వెళ్ళి ఇదే మాట అంది. నిత్యోపాసకుడు దారి ఇమ్మన్నాడు అని చెప్పగానే ఏరు దారి ఇచ్చింది, ఆవిడ తన భర్త దగ్గరికి వచ్చేసింది.

ఆవిడకి చాలా సందేహం కలిగింది, వారిద్దరి మాటలు ఏమి అర్థం కాలేదు. ఆ నది ఎందుకు దారిచ్చిందో ఈవిడకి అర్థం కాలేదు, భర్తని అడిగింది.

ఏమండీ ఆయనకు నేనే రోజు భోజనం పెడుతున్నాను శుభ్రంగా తింటున్నాడు, మరి 'నిత్యోపాసకుడు' అంటే నిత్యం ఉపవాసం ఉండేవాడు దారిమ్మంటే ఏరు దారి ఇచ్చింది, నాకు అర్థం కావట్లేదు అని అడిగింది. అప్పుడు ఆయన నువ్వు గమనించావో లేదో ఆయన సాధన చేసుకుంటున్నాడు, ఆ సాధన చేయడానికి ఆ శరీరం నిలబడాలి దానికి నువ్వు ఏది పట్టుకెళ్ళి పెట్టినా తింటున్నాడు. కానీ నువ్వు ఏమి పెడుతున్నావో! అది బాగుందో! లేదో! అవన్నీ ఆయన పట్టించుకోలేదు. అంతేకానీ ఆయన ఇది కావాలి అది కావాలి అని నిన్ను ఎప్పుడైనా అడిగాడా? అంటే ఎప్పుడు ఏమి అడగలేదండి, ఏది ఇచ్చినా ఇష్టంగానే తినేవాడు అంది. అందుచేత వాడు నిజంగా తింటున్నా తింటున్నాను అనుకునే వాడు కాదు, అందుచేత ఆయన భావం మటుకు తిన్నట్టే కాదు, కాబట్టి ఆయన 'నిత్యోపాసకుడు' అయ్యాడు, అందుకే ఆ ఏరు దారి ఇచ్చింది.

సరే ఆయన అంటే ఒప్పుకుంటాను మరి మీరు ఏమన్నారంటే?

'సదా బ్రహ్మచారి' దారిమ్మన్నాడని అన్నారు. మీరు ఎంత బ్రహ్మచారో నాకు తెలియదా? మీతో నేను కాపురం చేస్తున్నాను కదా? మరి సదా బ్రహ్మచారి మీరు ఎలాగ అవుతారు? అని అడిగింది. అప్పుడు ఆయన చెప్పాడు, నేనైనా నీతో కాపురం చేస్తున్నా, సాధన మీదే నా దృష్టి తప్ప నాకు దేని మీద దృష్టి లేదు. ఉన్నావు కాబట్టి నీతో ఆ కాపురం చేస్తున్నాను, కానీ నిజంగా ఆ భావమే నాకు లేదు, నా భావం అంతా కూడా ఈ సాధన మీదే కానీ ఇంకదేనిమీద లేదు. అందుచేతే ఆ నది దారిచ్చింది అన్నాడు.

అంటే ఇక్కడ వీళ్ళద్దరూ 'కర్మ' చేస్తున్నా 'కర్మ' చేయని వారు అయ్యారు. ఇక్కడ భావం ప్రధానం అన్నది మనం తెలుసుకోవాలి. అందుచేత మీరుకూడా భావాన్ని శుద్ధంగా ఉంచుకోవాలని తెలుసుకోవాలి .

**ఇంకొక ఉదాహరణ:-**

ఒక ఊరిలో ఇలాగే ఒక సాధువు ఉన్నాడు, ఆయన ఇంటి ప్రక్కనే ఒక వేశ్య ఉంది. ఈ వేశ్య దగ్గరికి విటులు వస్తూ ఉంటారు, ఆ సాధువు దగ్గరికి సాధకులు వస్తూ ఉంటారు. ఈ వేశ్య తన వృత్తి సాగిస్తూ ఉండేది. కానీ ఈవిడ దృష్టి ఎంతసేపు ఆ సాధువు మీదే ఉండేది. ఆ సాధువు ఏం చెప్తున్నాడో! ఏం జ్ఞానం బోధిస్తున్నాడో! ఆ జ్ఞానం నేను తెలుసుకుంటే ఎంత బాగుంటుంది. నేను కూడా ఆ జ్ఞానాన్ని పొందొచ్చు కదా? అని ఎప్పుడు తాను వృత్తి చేసుకుంటున్నా దృష్టి మటుకు ఆ సాధువు మీద ఉండేది.

అలాగే ఆ సాధువు రోజూ జ్ఞానాన్ని బోధించేవాడు. కానీ ఆయన దృష్టి ఎంతసేపు ఈ వేశ్య మీదే ఉండేది. ఆవిడ చాలా బాగుంటుంది, ఇప్పుడు ఏం చేస్తుందో! ఇలాగ ఆయన దృష్టి ఆవిడ మీద ఉండేది. కొన్నాళ్ళకి ఇద్దరు కాలం చేశారు, పైకివెళ్ళాక సాధువు నరకానికి వెళ్ళాడు, వేశ్య స్వర్గానికి వెళ్ళింది.

అంటే దీని అర్థం వేశ్య వృత్తి చేస్తున్నా భావం మటుకు ఆ సాధువు చెప్పే జ్ఞానం మీద ఉంది కాని వృత్తి మీద లేదు.

అలాగే సాధువు జ్ఞానాన్ని బోధిస్తున్నా దృష్టి వేశ్య మీదే ఉండడం వల్ల వీడు కర్మ చేయపోయినా కర్మ చేసినవాడయ్యాడు, కారణం భావం ప్రధానం కాబట్టి. ఇదే **"కర్మలో అకర్మ, అకర్మలో కర్మ"** అంటే!

వశిష్టుల వారు ఆత్మజ్ఞాని కర్మలో అకర్మత్వాన్ని, అకర్మలో కర్మత్వాన్ని చూస్తూ శాంతంగా సుఖ పూర్వకంగా ఉంటాడు, అని చెప్పడం జరిగింది. మీరు కూడా ఆ రకమైనటు వంటి స్థితికి చేరుకోవాలి. మీరు ఆత్మజ్ఞానులు అవుతే ఆ రకంగానే జీవిస్తారు

అంతేకానీ చాలామంది తాము చేసే పుణ్య కర్మలు గొప్ప ఫలితం ఇస్తాయి అనుకుంటారు. కానీ పుణ్యం చేసినా కూడా భావం శుద్ధంగా ఉండాలి, భావమే ప్రధానం అని తెలుసుకోవాలి. అందుకే భగవంతుడు భావ ప్రియుడు అంటాడు. ఆయన భావాన్నే ఇష్టపడతాడు కాని పనిని చూడడు, ఏ భావంతో వీళ్ళు ఆ పని చేస్తున్నారు అన్నదే చూస్తాడు.

చాలామంది ఓ కళ్యాణ మండపానికో, గుడికో, ఇంకో దానికో ఓ లక్ష రూపాయలు డొనేషన్ ఇస్తారు. కానీ ఆ డొనేషన్ ఇవ్వడానికి వాళ్ళ భావం, వాళ్ళ ఉద్దేశం వాళ్ళ పేరు అక్కడ పెద్ద అక్షరాలతో వ్రాస్తారని. అంటే వాడు ఆ పేరు ఆశించి ఇచ్చాడు కానీ నిజంగా నిష్కామంగా ఇవ్వలేదు. ఇంత డొనేషన్ ఇచ్చినా వాడు ఏమనుకుంటాడు అంటే నేను ఇంత ఇచ్చాను కాబట్టి నాకు చాలా గొప్ప ఫలితం వస్తుందని. కానీ భగవంతుని దృష్టిలో వీడు ఇచ్చినా కూడా ఇవ్వని వాడు అవుతాడు.

కానీ ఎవరైతే కొద్దిగా ఇచ్చినా పవిత్ర భావంతో ఇస్తే, ఆంటే పేరు కోసం కాకుండా! ఇవ్వాలనుకుని ఇస్తే అదే అసలైన దానం. కారణం వాడు పేరు ఆశించలేదు కాబట్టి. పేరు కోసం చూడలేదు! అందుచేత ఎంత కొద్దిగా ఇచ్చినా భావం పవిత్రంగా ఉండడం వల్ల వీడు గొప్ప దానం ఇచ్చిన వాడు అవుతాడు. అన్ని లక్షలు ఇచ్చినా వాడు ఆశించడం వల్ల ఫలితం పొందలేదు.

కానీ పేరు ఆశించని వాడు  ఫలితం పొందగలిగాడు.

అందుకే మీరు ఏమి ఇచ్చినా మీకు పబ్లిసిటీ అక్కర్లేదు, ఇచ్చారా? లేదా? అన్నది ముఖ్యం. కారణం జనులకు మీరు ఇచ్చింది తెలియవలసిన అవసరం లేదు. కానీ మీరు ఏది చేసినా ఈ సృష్టిలో రికార్డు అవుతుంది, ఆటోమేటిక్ గా దాని ఫలితం ఇవ్వబడుతుంది.

గుర్తుపెట్టుకోండి అందుకే ఏ పని చేసినా నిష్కామంగా చేయాలన్నారు, అంటే చేసిన కర్మకు ఫలితం ఆశించకూడదు అన్నారు.

చాలామంది పూజలు చేస్తారు, కాని ఎన్నో కోరికలు కోరుతారు. దానివల్ల  ఫలితం ఉండదు. మీరు ఇవన్నీ  తెలుసుకొని ఆచరిస్తే జీవితంలో లాభం పొందుతారు.

ఆ స్థితి మీకు రావాలి అంటే ఖచ్చితంగా మనసుని శుద్ధి చేసుకోవాలి. మనసును శుద్ధి చేయాలంటే మరి విశేషమైన ధ్యానం చేసి, సాత్వికమైన శాకాహారం తీసుకుంటే  మీరు ఆ స్థితి పొందగలుగుతారు అంతకన్నా గొప్ప పని, గొప్ప అదృష్టం ఏమీ లేదు.  మరి అటువంటి వాడే జ్ఞాని.


**YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు**

a) Channel Name : Tatavarthy Veera Raghava Rao. ఇందులో 2500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే PMC వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క YouTube Channel ప్రారంభించారు.  Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు  Tatavarty Spiritual Trainees ఛానెల్‌లో చూడండి.

d) Direct గా  YouTube app లోకి వెళ్ళి search bar లో Tatavarthy Veera Raghava Rao అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.


::3::

## లోకంలో చాలామంది ధనానికి ప్రాముఖ్యం ఇస్తారు, కానీ జ్ఞానం గురించి చాలామందికి తెలీదు. కాని ధనం కంటే, జ్ఞానం ఎంతో గొప్పది

- ♦ ధనము నశించిపోయేది, కాని జ్ఞానం నశించదు.
- ♦ ధనము కూడా రాదు, కానీ జ్ఞానం కూడా వస్తుంది.
- ♦ ధనం దుఃఖం తొలగించదు, కానీ జ్ఞానం దుఃఖం తొలగిస్తుంది.
- ♦ ధనం దుఃఖాన్ని పెంచుతుంది, కానీ జ్ఞానం దుఃఖాన్ని హరిస్తుంది.
- ♦ ధనం మీ కర్మల్ని దగ్ధం చేయలేదు, కాననీ జ్ఞానం మీ కర్మలన్నిటిని దగ్ధం చేస్తుంది.

అంత గొప్పది జ్ఞానం, అందుకే ప్రపంచంలో ఎవరికి జ్ఞానం ఉందో వాళ్ళనే గొప్పవాళ్ళు, దైవ స్వరూపులు అంటారు .

ఒక రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస, వివేకానంద మరి మెహర్ బాబా, సత్య సాయిబాబా, యోగానంద పరమహంస, మరి బుద్ధుడు, జీసస్, కృష్ణుడు, మహమ్మదు ఇలా గొప్ప గొప్ప వాళ్ళంతా యోగీశ్వర్యులు. వారి దగ్గర అపారమైన జ్ఞాన సంపద ఉంది. వారి లాగే మీరంతా తయారుకావాలి.



## ధ్యానం చేసే పద్ధతి
## శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

## ::4::

## "దేహానికి ప్రాముఖ్యం తగ్గిస్తే ఆత్మకు ప్రాముఖ్యం పెంచుకోవచ్చు"

ఆత్మజ్ఞానం పొందిన వారు దేహానికి, దేహ సుఖాలకు ప్రాముఖ్యం ఇవ్వరు. ముఖ్యంగా ఆత్మకు, ఆత్మ కార్యక్రమాలకు, ఆత్మ ఉన్నతికి ప్రాముఖ్యం ఇస్తారు.

వశిష్టుల వారు చెప్పినట్టుగా, నా జీవితంలో కూడా ఎంతో మార్పు వచ్చింది. పత్రిగారు పరిచయం కాకముందు ఎంతసేపు దేహానికి, దేహ సుఖాలకే ప్రాముఖ్యం ఇచ్చేవాడిని.

పత్రిగారు వచ్చాక నేను దేహం కాదు అని తెలిసింది, ఎంత సంపాదించినా ఉపయోగం లేదు. ఆత్మైన నేను సంపాదించవలసింది జ్ఞానము అని తెలిసి ఆశ్చర్యపోయాను. అప్పటి నుంచి వ్యాపారాలన్నీ మూసేసి ఆత్మకు లాభించే జ్ఞానం సంపాదించడం మొదలుపెట్టాను. దానికి పత్రిగారి లాగే ఊరూరు తిరిగి ధ్యానం చెప్పడం మొదలు పెట్టాను.

రమణ మహర్షి దగ్గరకి కోటీశ్వరులంతా వచ్చి ఆయన కాళ్ళ మీద పడతారు, కారణం ఆయన దగ్గర ఉన్న జ్ఞానం. ఇది అర్థం చేసుకునే ఆత్మ కార్యక్రమాలకు ప్రాముఖ్యం ఇవ్వడం మొదలు పెట్టాను.

పత్రి గారిని బట్టి "సమయం వృథా చేయకూడదు " అని తెలుసుకున్నాను. సరదాలు, షికారులు లాంటివి అన్ని ఆపేసాను. ఎంతసేపూ ఆత్మకు లాభం కలిగించే పనుల మీదే ఎక్కువ దృష్టి పెట్టాను. అలాగే ఆత్మజ్ఞానానికి సంబంధించి పుస్తకాలు చదవడం, అటువంటి సందేశాలు వినడం చేస్తున్నాను. అలాగే భీమవరంలో మూడు రోజుల ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరాలు ప్రారంభించాను.

**వశిష్టుల వారు "దేహానికి ప్రాముఖ్యం తగ్గిస్తే ఆత్మకు ప్రాముఖ్యం పెరుగుతుందని చెప్పారు."**

అందుచేత ఆత్మకు ప్రాముఖ్యం ఇవ్వాలి. కారణం ఎప్పుడైతే మీరు శరీరం వదిలేసి పైకి వెళ్తారో! అప్పుడు తెలుస్తుంది శరీర సంబంధమైనవి ఏవీ రావని. అందుచేత గుర్తుపెట్టుకోండి పత్రిగారు చెప్పినట్టు దేహా అవసరాలకు పరిమితమై, మిగిలిన సమయం ఆత్మ కోసం కేటాయించాలి. అంటే ధ్యానానికి ఆత్మ జ్ఞానానికే ప్రాముఖ్యం ఇవ్వాలి.

## ::5::

## "ఆత్మజ్ఞాని కూడా పట్టుకెళ్లగలిగే ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకుంటాడు."

పత్రి గారి పరిచయం కాకముందు దేహమే నేను అని భావించారు. అందుచేత దేహం కోసం, దేహ లాభాల కోసం, దేహ అందం కోసం, దేహ ఆరోగ్యం కోసమే కృషి చేసేవారు.

పత్రి గారి పరిచయంతో నేను దేహం కాదు, ఆత్మ అని తెలుసు కున్నారు. అంతకుముందు నడిచే నడక ఒక రకంగా ఉంటే ఇప్పుడు పూర్తిగా భిన్నంగా ఉంది. మీరంతా ఆత్మ నేను అనే భావంలో ఆత్మ మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నారు, ఆత్మ లాభాల కోసమే కృషి చేస్తున్నారు.

ఆత్మజ్ఞానం పొందిన వారి ప్రవర్తన ఎలా ఉంది అన్న దాని మీద చెప్పుకుంటున్నాం. ఎక్కడి నుంచి అంటే యోగ వాశిష్టం నుంచి వశిష్ట మహర్షి శ్రీరామచంద్రుల వారికి బోధించి నటువంటి బోధలోని కొన్ని విషయాలు మనం తెలుసుకొని దాంట్లో నుంచే ఈ విషయాలన్నీ చర్చించు కుంటున్నాం.

మీరు సాధన చేస్తున్నారు, పుస్తకాలు చదువుతున్నారు, సాంగత్యాలు చేస్తున్నారు, ఆత్మ సేవలు కూడా చేస్తున్నారు, మరి ఇన్ని చేస్తున్నా ఆత్మజ్ఞానం ఎంత సంపాదించారు? ఏ స్థితిలో ఉన్నారు? ఎక్కడ ఉన్నారు? మీరు చేసే ఈ కృషి వల్ల ఫలితం వచ్చిందా? రాలేదా? ఈ విషయాలు తెలుసుకోవాలి.

మరి వశిష్టులు వారు చెప్పినటువంటి ఆ విషయాలకు అనుగుణంగా మీరు ఉన్నట్లయితే కచ్చితంగా మీలో జ్ఞానం పెరిగినట్లే. చాలామందికి ఇది అర్థం కాదు మనలో జ్ఞానం పెరిగిందా? లేదా? అన్నది మీ ప్రవర్తనను బట్టి చెప్పొచ్చు.

ఊరికే ఏదో తెలుసుకున్నంత మాత్రాన ప్రయోజనం లేదు, ఆచరించాలి. అవి ఆచరిస్తుంటే పర్వాలేదు, లేకపోతే దానికి అనుగుణంగా

మీ ప్రవర్తన మార్చుకోవాలి. లేకపోతే సాధన పెంచుకోవాలి, పుస్తకాలు చదివి జ్ఞానం సంపాదించాలి, సాంగత్యాలు కూడా చేస్తూ ఉండాలి.

సృష్టిలో ఎవరు గొప్పవాడు అంటే ఎవరైతే జ్ఞానం సంపాదిస్తారో వాళ్ళే గొప్పవాళ్ళు. అసలు కొద్దిపాటి జ్ఞానం సంపాదించినా మీరు గొప్పవారే. ఏ జ్ఞానం లేని వాడిని అజ్ఞాని అంటారు, అజ్ఞాని దుఃఖంలో ఉంటాడు, ఎంత అజ్ఞానంలో ఉంటే అంత దుఃఖం ఉంటుంది. ఎంత జ్ఞాని అవుతూ ఉంటే వాడు దుఃఖంలో నుంచి అంత బయట పడతాడు.

మీరు చేసే ప్రయత్నం ఈ దుఃఖంలో నుంచి బయట పడడానికే. ఇంకోటి కూడా గుర్తుపెట్టుకోవాలి, మీరు సంపాదించిన కోట్ల కొద్ది ధనం ఏదీ మీకు కూడా రాదు. మీరు ఎన్నో పదవులు సంపాదించొచ్చు, ఎంతో గొప్ప విద్య చదవచ్చు, అలాగే ఎన్నో రకాలైనటువంటి పదవులు, అవార్డులు పొందొచ్చు, కాని ఏదీ మీ కూడా రాదు. కాని మీరు సంపాదించుకున్న జ్ఞానమే మీ కూడా వస్తుంది.

జ్ఞానం కూడా వస్తుంది అని ఎలా చెప్పగలరు అనచ్చు. ఇప్పుడు నేను అన్నీ చెప్తున్నాను అంటే గత జన్మల నుంచి నేను ఎంతో సాధన చేసి ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకుని ఉండడం వల్లే ఈ స్థితిలో ఉన్నాను.

వచ్చిన కొత్తలో రెండు మూడేళ్లకే నేను చెప్తూ ఉంటే ఆశ్చర్యపోయే వారు ఉన్నారు. ఎందుకంటే నేను ఇంచుమించు 100 పుస్తకాలు వ్రాశాను. కొంతమంది అంటారు, ఇంత తక్కువ టైంలో ఇన్ని విషయాలు మీరు చెప్తున్నారు అంటే మాకు నమ్మ బుద్ధి కావట్లేదు, మీకు ఏదో పూర్వ జన్మ సుకృతం ఉంది అని అంటారు. అంటే వాళ్ళు చెప్పింది కరెక్టే, నేను చెప్పే విషయాలు చాలామటుకు నేను ఎక్కడ చదివినవి కాదు, ఎక్కడ విన్నవి కూడా కాదు. మరి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎలా వస్తున్నాయి? అంటే నా అంతరంలో

నుంచే వస్తున్నాయి.

అంతరంలో ఆత్మ ఉంది. ఆత్మ ఎక్కడి నుంచి వచ్చింది జన్మ జన్మల నుంచి వచ్చింది. జన్మ జన్మల్లో ఇలాంటి సాధనలు ఎన్నో చేసి, ఎన్నో పుస్తకాలు చదివి ఎంతో ఆత్మజ్ఞానాన్ని సంపాదించుకుని ఉండడం వల్ల. ఆ జ్ఞానం అంతా ఆత్మలో నిక్షిప్తమై ఉంటుంది. ఒకటే గుర్తుపెట్టుకోండి ఆత్మ అంటే సామాన్యమైనది కాదు.

ఆత్మ ఎంతో గొప్పది, ప్రపంచంలో ఉన్నటువంటి మొత్తం కంప్యూటర్స్ అన్ని కలిపినా కూడా ఆత్మకి ఒక పార్ట్ కూడా కాదు. మరి అటువంటి ఆత్మలో అన్ని జన్మలలోని వన్నీ ఆత్మలో రికార్డు అవుతుంది.

చాలామంది థర్డ్ ఐ అంటారు. థర్డ్ ఐ అంటే ఆత్మే, ఆత్మనే మూడో కన్ను అంటారు. ఎప్పుడైతే మీరు ధ్యానం చేస్తారో ఆత్మ స్థితికి వెళ్తారు. ఆ స్థితికి వెళ్ళినప్పుడు మనసు పూర్తిగా శూన్యం అయిపోవాలి, అప్పుడు ఉండేది ఆత్మ ఒకటే. అదే ఆత్మ స్థితి, ఆ స్థితిలో ఆత్మ లో ఉన్న వన్నీ కూడా మీరు ఒక్కొక్కటి పొందగలుగుతూఉంటారు.

మనసును శూన్యం చేయడం అంత తేలికేం కాదు. కానీ ఆ స్థితి సంపాదిస్తే మీకంటే గొప్పవాళ్ళు ఉండరు. అలాంటి వాళ్ళనే దేవుళ్ళు అని పిలుస్తాం. కనీసం మీరు ఆ మూడో కన్నుతో అన్ని చూడలేక పోయినా ఆత్మలో నిక్షిప్తమైనటు వంటి జ్ఞానాన్ని అందుకునే అవకాశం ధ్యానం చేస్తే కలుగుతుంది. ఎంచేతనంటే నా విషయానికి వస్తే ధ్యానం చేయక ముందు నాకేమీ తెలియదు, ఇన్ని పుస్తకాలు వ్రాస్తానని కూడా నేను అనుకోలేదు.

కానీ ఎప్పుడైతే ధ్యానం చేయడం మొదలుపెట్టానో! మెల్లి మెల్లిగా ఒకదాని తర్వాత ఒకటి అలా అందుతున్నాయి. అప్పుడు అనిపించింది ఇది ఇప్పుడు జరిగింది కాదు అని. అలాగే నేను చెప్పేటు వంటి కొన్ని సబ్జెక్టులు

కొన్ని టాపిక్స్, ఒక్కోసారి ఎక్కడైనా  పుస్తకం చూస్తే అందులో కనిపించేవి. అరే ఇప్పుడు నేను చెప్పిన విషయమే ఇందులో ఉందే అని అనిపించేది. దాన్ని బట్టి అర్థమయింది ఇంతకుముందు జన్మలో నేను సంపాదించిన  జ్ఞానం నా కూడా వచ్చింది అని. తెలివైనవాడు ఎవడంటే కూడా వచ్చే దాన్ని సంపాదించు కున్నవాడు, కూడా రాంది ఎంత సంపాదించిన దండుగే.

ఒక విషయం ఏంటంటే? ఈ శరీరము మీకు ఒక అద్దె ఇల్లు లాంటిది. అంటే అద్దె ఇంట్లో మీరు ఎలా ఉంటారో! ఈ శరీరంలో ఆత్మ అయినటు వంటి మీరు అలా ఉన్నారు. అద్దె ఇంట్లో ఉన్నవాడు అద్దె ఇంటికి ప్రాముఖ్యం ఇవ్వడు. ఆత్మకి అంటే తనకి ప్రాముఖ్యం ఇచ్చుకుంటాడు. ఆ ఇంటికి డెకరేషన్లు చేయించడు, పాలరాళ్లు వేయించడు, గ్రానైట్లు వేయించడు, ఇన్నీ చేయించడు ప్యాలస్‌లా తయారు చేయడు. కారణం అద్దె ఇల్లు ఖాళీ చేయవలసి వస్తే చేసినవన్నీ వేస్ట్ అయిపోతాయి కాబట్టి.

అందుచేత కూడా పట్టుకెళ్ళ గలిగేవి సంపాదించుకుంటాడు. ఎప్పుడైతే డబ్బు, బంగారము ఇలా కూడా పట్టుకెళ్ళగలిగే వస్తువులు సంపాదించు కుంటాడో! ఇల్లు ఖాళీ చేయమన్నప్పుడు లారీ తీసుకొచ్చి ఆ లారీలో వేసి హాయిగా పట్టుకు పోయి కొత్త ఇంట్లో పేర్చుకుంటాడు. కానీ అంతా ఇంటికి పెడితే మీరు కూడా పట్టుకెళ్ళగలిగెవి సంపాదించకపోతే ఏడుస్తూ వెళ్ళవలసి వస్తుంది.

తెలివైన వాడు ఏం చేస్తాడు అంటే కూడా పట్టుకెళ్ళగలిగే వాటిని సంపాదించు కుంటాడు. దానికి మటుకు పెట్టుబడి పెట్టడు.  ఓ బల్బు పోతే బల్బు వేస్తాడు. రంగులు ఏమైనా పోతే కొద్దిగా బాగా ఉండ లేకపోతే రంగులు వేస్తాడు. కొంతమంది అవి కూడా చేయించరు, అన్ని కూడా పట్టుకెళ్ళగలిగేవే సంపాదించుకుంటారు. అలాగే మీరు కూడా పట్టుకెళ్ళగలిగేవే సంపాదించు

కోవాలి. అంతేగానీ అన్ని ఈ దేహానికి పెడితే ఈ దేహం పోతే మీరు సంపాదించినవన్నీ పోతాయి. ఆ ఇంటికి పెడితే సంపాదించినవన్నీ ఎలా పోతాయో ఈ దేహానికి పెట్టినవన్నీ పోతాయి.

ఆత్మ కూడా పట్టుకెళ్ళగలిగేవి జ్ఞానం, లేకపోతే మీరు చేసిన కర్మల ఫలితాలు. ఇవే తప్ప అంతకన్నా ఏవీ కూడా రావు, ఇది అర్థం చేసుకున్న వాళ్ళు కూడా పట్టుకెళ్ళగలిగే ఆత్మకు లాభించే జ్ఞానాన్ని పట్టుకెళతారు. ఆ జ్ఞానం మీరు ఎంత పట్టుకెళ్తే ఈ శరీరం వదిలిన తర్వాత అంతా గొప్ప లోకాలు చేరుకో గలుగుతారు. అంతేకాదు తర్వాత మీరు తీసుకునే జన్మ కూడా అంత గొప్పది అయి ఉంటుంది.

పత్రి గారు అపారమైన జ్ఞాన సంపన్నుడు. అందుచేత ఆ జ్ఞాన ధనాన్ని మీరు సంపాదించుకోవాలి. పత్రిగారు ప్రతి క్లాసులో కూడా చెప్పేవారు. ఎవరైతే సాధన చేస్తారో,ఈ జ్ఞాన వంతమైన పుస్తకాలు చదువుతారో, ఆత్మజ్ఞానాన్ని బోధించగలిగే వారి సాంగత్యం చేస్తారో, అలాగే ఇటువంటి సేవలు చేస్తారో వారు జ్ఞానాన్ని అపారంగా సంపాదించుకుంటారు. సంపాదించు కోవడమే కాదు వారు గొప్ప స్థితికి ఎదుగుతారు. గుర్తుపెట్టుకోండి ఆ జ్ఞానం సంపాదించుకున్న వాళ్ళు చాలా ఉన్నత లోకాలు పొందడమే కాదు, ఆ ఉన్నత లోకాల్లో జ్ఞానులైనటు వంటి వాళ్ళ సాంగత్యం లభిస్తుంది.

ఇక్కడ మనమంతా ఎలా కలిశామో శరీరం వదిలినటువంటి ఆత్మలు అక్కడ కలుస్తాయి, అక్కడ చర్చించుకుంటారు జ్ఞానాన్ని వాళ్ళతో పంచుకుంటారు. అలా అక్కడ కూడా జ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటారు. తర్వాత దానికి అనుగుణ మైనటువంటి జన్మని ఎంచుకుని భూమి మీదకి వస్తారు. అందుచేత జ్ఞానం సంపాదించడం అంత తేలికేం కాదు, కానీ సంపాదించిన వాడు చాలా గొప్పవాడు అదృష్టవంతుడు.

## ::6::

## "మానవుడు ఏమీ పట్టుకెళ్లకుండా ఉత్త చేతులతో వెళ్ళిపోతున్నాడు."

ఏమి పట్టుకెళ్ళకుండా ఉత్త చేతులతో అని వశిష్టులవారి సందేశం. అంటే ఎవ్వరైనా సరే శరీరం వదిలినప్పుడు ఉత్త చేతులతోనే వెళ్ళి పోతారు. అంటే ఆత్మ అయిన తాను భూమి మీద నుంచి వెళ్ళేటప్పుడు శరీరాన్ని వదిలేస్తారు. అలాగే శరీరంతో పాటు సంపాదించుకున్నవి, పొందినవి అన్నిటినీ వదిలేసి వెళ్ళిపోతున్నాడు.

అంటే ఒక జీవితకాలం కష్టపడి సంపాదించుకున్నవి, పోగేసుకున్నవి, దాచుకున్నవి అన్నీ వదిలేయవలసి వస్తుంది. కానీ మానవుడు ఈ విషయం ఆలోచించట్లేదు, ఎందుచేతనంటే జీవించి ఉన్నప్పుడు తనకు ఉన్నవి సంపాదించు కొన్న వాటిని చూసి మురిసిపోతున్నాడు, గర్విస్తున్నాడు. కానీ అవన్నీ వదిలేయవలసి వస్తుంది, ఒక్కటి అయినా కూడా తీసుకు వెళ్ళలేనన్న విషయం జీవించి ఉన్నప్పుడు తెలుసుకోలేకపోతున్నాడు, ఆలోచించలేక పోతున్నాడు.

పైకి వెళ్లిన తాను ఎంత నష్టపోతున్నాడో! పైకి వెళ్లిన తర్వాతే తెలుసుకోగలుగుతున్నాడు. కానీ ఎవరైతే భూమి మీద ఉండగానే ఈ విషయం తెలుసుకోగలరో వారు చాలా అదృష్టవంతులు. ఎందుచేతనంటే? ఏదైతే తన కూడా అంటే ఆత్మ కూడా తీసుకువెళ్ళగలరో! అది సంపాదించుకున్న వాడు చాలా గొప్పవాడు అవుతాడు.

అందుకే వశిష్ఠుల వారు ఈ విషయం చెప్పడం జరిగింది. మరి ప్రతి ఒక్కరూ వశిష్టులవారు చెప్పిన విషయం గురించి బాగా ఆలోచించి, జీవించి ఉండగానే తాను వెళ్లేటప్పుడు తీసుకువెళ్ళగలిగేది సంపాదించుకోవాలి. అలా తీసుకువెళ్ళగలిగేదే జ్ఞానం.

అటువంటి జ్ఞానం సంపాదించుకోమనే పత్రి గారు ప్రతి ఒక్కరికి బోధిస్తున్నారు. ఆ జ్ఞానమే మనమంతా సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నాం.

అదే జిడ్డు కృష్ణమూర్తి గారు కూడా చెప్పడం జరిగింది. ఆయన ఏమన్నారు అంటే **"అందరికోసం బ్రతికినా, మీకు దక్కింది ఏమిటి?"** అన్నారు. అంటే గొప్ప వారంతా ఈ విషయమే చెప్తున్నారు.

అందుచేత ప్రతి ఒక్కరూ బాగా ఆలోచించాలి. ఎందుకు కూడా రాని వాటి గురించి తప్పులు, పాపాలు చెయ్యాలి, వాటిని మరల తెచ్చుకొని కష్టాలు అనుభవించాలి? అంతే కాదు పాపలతో పైలోకాలకు వెళ్ళినప్పుడు ఏ లాభము ఉండదు. భూమ్మీదకు వస్తే అన్ని కష్టాలే.

అందుచేత ప్రతి ఒక్కరూ ఈ విషయం బాగా ఆలోచించి, తాను దేహం కాదు ఆత్మను అన్న విషయం తెలుసుకొని, భూమి మీద శాశ్వతంగా ఉండను, ఉన్న సమయంలో నా శాశ్విత లోకంలో లాభం కలిగించే జ్ఞానాన్ని సంపాదించుకునే ప్రయత్నం చేయాలి.

దానికి తీవ్రంగా ధ్యానం చేయాలి. అదే ప్రతి ఒక్కరూ ఆచరించ వలసింది, అంతకన్నా ఏమీ లేదు. అందుచేత వశిష్టులు వారు ఇచ్చినటువంటి జ్ఞాన సందేశాలు బాగా ఆలోచించి ఆచరించే ప్రయత్నం ప్రతి ఒక్కరూ వేయాలి.

మీరు భూమిమీదకు వచ్చింది, భూమి మీద ఉన్నవన్నీ సంపాదించు కోవడానికి కాదు. అంటే ధనం కోసం, పిల్లల్ని కనడం కోసం, పెద్ద పెద్ద చదువులు చదవడం కోసం, సంపదలు కోసం, భోగాలు కోసం, సుఖాలు కోసం రాలేదు. ఎందుచేతనంటే ఇవన్నీ మీరు శరీరం వదిలినప్పుడు ఒక్కటి, కూడా పట్టుకెళ్ళలేరు. ఈ విషయమే వశిష్టులవారు బోధించడం జరిగింది.

మీరు చూడండి స్మశానం దగ్గర శవాన్ని తగలబెడుతూ ఉంటారు. అది తగలబెడుతూ ఉంటే అంతా కూర్చుని చివరికి ఎవడైనా ఇలా వెళ్ళిపోవాల్సిందే కదా? కూడా ఏమీ రావు, అని అనుకుంటారు.

విచిత్రం ఏమిటంటే? మరల ఇంటికి వెళ్లగానే అక్కడ అనుకున్నది ఒక్కటి కూడా ఆచరణలోకి రాదు. మరల తప్పులు, పాపాలు చేస్తారు, వాడి జీవితానికి సరిపడా ఉన్నా ఇంకెందుకురా? అంటే నా పిల్లల కోసం అంటాడు. వాళ్ళకి కూడా సరిపడా సంపాదిస్తాడు, నీ కొడుకులకి కూడా సరిపోతుంది కదా అంటే, నా మనవలకి ఉండాలి కదా? అంటాడు.

మరి వాళ్ళ తరాలన్నిటికీ వీడే సంపాదిస్తే వాళ్ళు ఏం చేస్తారు? వాళ్లు ఏం చెయ్యక్కర్లేదా? అసలు వాళ్ళ సంగతి వీడికి ఎందుకు? అందుకే దీన్ని శ్మశాన వైరాగ్యం అంటారు. అంటే అక్కడే నాలుగు మాటలు అనుకుంటారు, తరువాత వాటిగురించి పట్టించుకోరు.

అందుచేత ఆత్మజ్ఞానం అబ్బితే ఇదంతా అర్థం చేసుకుంటారు. ఇక్కడ నాది అన్నది లేదు, ఎవరిదీ లేదు అంతా ఆ దైవానిదే. అంతా భగవంతునిదే, ఆ పరబ్రహ్మదే అన్న విషయం తెలుసుకుంటారు.

మీరు కనుక ఆ భావంలో ఉండగలిగితే.. మీ దగ్గర ఉన్నాయని వదిలేయమని కాదు, ఇచ్చేయమని కాదు, అనుభవించద్దని కాదు. ఉంటే అనుభవించండి, లేకపోతే లేదని బాధపడకండి. ఇతరులని చూసి అసూయ పడకండి, వాటిని సంపాదించడానికి తప్పులు, పాపాలు చేయకండి అదే మీరు తెలుసుకోవాల్సింది. అందుకే పత్రి గారి గురువు సదానంద యోగి చెప్పినటువంటి సందేశం “లేనిది కోరరాదు, వస్తూ ఉంటే కాదనరాదు, పోతూ ఉంటే పోతుందని బాధపడరాదు” అన్నారు.

నీది కాని దాని గురించి ఎలా ప్రవర్తిస్తావో! నీ దగ్గర ఉన్నవన్నీ కూడా అలాంటివే అనేటటువంటి భావంలో ఉండాలి. అందుకే ఉంటే అనుభవించండి, లేకపోతే లేదని బాధపడవద్దు అంటారు. అలాంటి మహానుభావులు చెప్పినటువంటి విషయాలకు అనుగుణంగా జీవిస్తే మీరుకూడా అదృష్టవంతులని అనుకోవచ్చు.

అందుకే రమణ మహర్షి దేహానికి ప్రాముఖ్యం ఇవ్వలేదు, కాని దేహాన్ని ఉపయోగించుకున్నారు. ఆయన దేహంతో అపారమైన సాధన చేయించి జ్ఞానం సంపాదించుకున్నాడు. ఆయన మౌనంలో ఉన్నా కూడా దేశ విదేశాల నుంచి ఎన్నో వేల మంది వచ్చి ఆయనను కలవడం, మౌనంలోనే ఆయన ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగేది. ఆయన "నువ్వు ఎవరో తెలుసుకో! అనే సందేశం ఇచ్చారు.

అందుచేత నువ్వు ఎవరు? అన్నది విచారణ చేస్తే తెలుస్తుంది. నేను ఆత్మను, నేను దేహం కాదు అని అనుభవ పూర్వకంగా తెలుసుకోవాలంటే ఎవ్వరైనా సరే ధ్యానం చేయాలి. అందుకే రమణ మహర్షి నువ్వు ఎవరో తెలుసుకో అన్నారు.

పత్రీజీ అది అనుభవపూర్వకంగా తెలుసుకోవడానికి, "శ్వాస మీద ధ్యాస" ధ్యాన సాధన చేయమన్నారు. ఆయన ఏ టాపిక్ చెప్పినా, ఏ సమస్య గురించి మాట్లాడినా, దేని గురించి చెప్పినా అంతా కూడా చివరికి ధ్యానం దగ్గరికి వస్తుంది, ధ్యానం చేయమనే చెప్తారు. మరి అంతటి మహానుభావుడు అంత జ్ఞాన సంపన్నుడైనటువంటి పత్రీజీ, ధ్యానం చేయమన్నారు అంటే ధ్యానంలో ఎంత గొప్పతనం ఉందో మనం తెలుసుకోవచ్చు. ఇప్పుడు పత్రి గారిని అనుసరించి ఎంతో మంది ధ్యానం చేస్తున్నారు, జ్ఞానం సంపాదించు కుంటున్నారు.

## ::7::

## "ఆత్మజ్ఞానికి కోరికలు, సంకల్పాలు ఉండవు"

ఆత్మజ్ఞానికి కోరికలు, సంకల్పాలు ఉండవు. ఈ విషయం భగవద్గీతలో కూడా చెప్పబడింది. ఇంచుమించు యోగ వాశిష్టంలో ఉన్నటు వంటి జ్ఞానం చాలా మటుకు మనకు భగవద్గీతలో కూడా కనిపిస్తుంది.

**శ్లో॥ యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః ।**
**జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః ॥ (భ.గీ.4-19)**

తాత్పర్యం:- అంటే ఎవరి యొక్క సమస్త కర్మలు కోరికలు, సంకల్పాలు అన్నవి లేకుండా ఉంటాయో! అంతేకాదు జ్ఞానమనే అగ్ని చేత కర్మలన్నీ దగ్ధమై ఉంటాయో! అట్టి వానిని పండితుడని విజ్ఞులు పేర్కొంటారు. పండితుడు అంటే జ్ఞానంలో పండినవాడు, పరాకాష్టకి చేరినవాడు, అద్భుతమైన జ్ఞాన సంపద కలిగినవాడు. వాడికి కోరికలు, సంకల్పాలు ఉండవు.

నేను మొదటి నుంచి సంకల్పాలు వద్దు అని చెప్తాను. చాలామంది వాటి కోసమే ధ్యానంలోకి వస్తారు, అంటే చాలా క్రింది స్థాయిలో ఉన్నారు అని తెలుసుకోవాలి.

కాని "చేయవలసింది చేస్తే రావలసింది వస్తుంది" అని తెలుసు కోవాలి. ఇది సృష్టి నియమం. దానికి కోరవలసిన పని లేదు, సంకల్పాలు పెట్టుకోవలసిన పని లేదు.

కోరి సాధించరాదు అని సదానంద యోగి స్పష్టంగా చెప్తూ ఉంటే మనం ఇంకా సంకల్పాలు పెడితే ఎలా? నాకు ఈ సమస్య పోవాలి, మరి సంకల్పం పెట్టి ఎంతసేపు చేయాలి? ఎన్నాళ్ళు చేయాలి? అని ప్రశ్నలు అడుగుతారు. అసలు ధ్యానంలోకి ఎందుకు వచ్చినట్టు? నా పరిస్థితి ఏంటి, నా సమస్యలు ఏలా అంటాడు. అన్నింటికీ సమాధానం ఒక్కటే "చేయవలసింది చేస్తే పొందవలసింది పొందుతారు." గుర్తుపెట్టుకోండి చేయవలసింది

చేయకుండా పొందవలసింది పొందలేరు.

అందుకే "చేసుకున్న వాడికి చేసుకున్నంత మహాదేవా" అన్నారు కానీ "కోరుకున్న వాడికి కోరుకున్నంత మహాదేవా" అనలేదు.

ఇది అర్థమవుతే శ్రీ కృష్ణ భగవానుడు చెప్పినట్టు, వశిష్టుల వారు చెప్పినట్టు కోరికల మీద దృష్టి పెట్టరు. ఆరాటం, ఆతృత ఉన్న వారే కోరతారు. ఒకటే గుర్తుపెట్టుకోండి మీకు "అర్హత లేకపోతే కోరినా రాదు, సంకల్పం పెట్టినా రాదు, అర్హత ఉంటే కోరకపోయినా వస్తుంది, సంకల్పాలు పెట్టక పోయినా వస్తుంది". ఇది సృష్టిలో ఉన్న ధర్మసూక్ష్మం. చాలామంది మేము సంకల్పం పెట్టుకుంటే అయిపోతుంది అంటారు.

గుర్తుంచుకోండి భగవద్గీతలో స్పష్టంగా చెప్పడం జరిగింది, "జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం" అని.

అంటే కర్మలన్నీ దగ్ధం చేసుకుంటే ఇంక కష్టాలు ఎక్కడ ఉంటాయి? జ్ఞానం లేకపోతేనే, ఆ రకమైన ప్రవర్తన లేకపోతే నీ కర్మలు దగ్ధం కావు. నువ్వు ఎన్ని తిప్పలు పడినా, ఎన్ని సంకల్పాలు పెట్టినా అనుకున్నది అవ్వదు. అందుచేత జ్ఞానం సంపాదించుకోవడం మీద దృష్టి పెట్టండి.

వశిష్టులు వారు కూడా జ్ఞానం పొందిన వారి ప్రవర్తన గురించే ఎన్నో విషయాలు బోధించారు. అందుచేత నిశ్చింతగా చేయవలసిన దాని మీద దృష్టి పెట్టండి! కోరవలసిన దాని మీద కాదు.

## ::8::

## “ఆత్మజ్ఞానులు ప్రాప్తించిన వాటితో తృప్తి చెంది, విజ్ఞతతో మనసు స్వాధీనంలో ఉంచుకుంటారు”.

కోరికలు లేని వారై ప్రాప్తించిన వాటితో తృప్తి చెంది విజ్ఞతతో మనసు స్వాధీనంలో ఉంచుకుంటారు. అంటే వాళ్ళకి కోరికలు అదుపులో ఉంటాయి, అంటే వారు ఉన్నదానితో తృప్తిచెంది అవసరాలకు పరిమితం అవుతారు.

కోరికలు కూడా ధర్మ యుక్తంగా ఉంటాయి, అధర్మ యుక్తంగా ఉండవు.

అందుచేత ప్రాప్తించిన వాటితో అంటే లభించిన వాటితో తృప్తి చెందుతారు. అంటే ఏదైతే సృష్టి నుంచి వారికి ఇవ్వబడిందో వాటితోటి తృప్తి చెందుతారు. ఇంకొకరితో పోల్చుకోరు అంటే వాడికి ఉంది, నాకు లేదు అన్న భావం ఉండదు. తన అర్హతను బట్టి ఎంత ఇవ్వబడాలో అంతా ఇవ్వబడింది. అనేటువంటి అభిప్రాయంతో ఉంటారు.

అందుకే పత్రిగారి గురువు గారైన సదానంద యోగి ఏమన్నారంటే?

“కోరి సాధించరాదు
కోరక వచ్చింది కాదనరాదు
వస్తూ ఉంటే వస్తూ ఉందని సంబరపడరాదు
పోతూ ఉంటే పోతుందని బాధపడరాదు.” అన్నారు.

ఇది మనకి పత్రి గారు పదే పదే చెప్తూ ఉంటారు. లోకంలో ఒకరికంటే ఇంకా ఎక్కువ ఉన్నోళ్ళు ఉంటూనే ఉంటారు, వాళ్ళతో మీరు కంపేర్ చేసుకోకూడదు.

మీరు భూమిమీదకు వచ్చిన పని ఒకటి, దాని మీద దృష్టి ఉంచాలి. అంతేకాని ఇక్కడికి వచ్చాక అందరిలాగే ధనం మీద వ్యామోహం పెరగకూడదు.

అజ్ఞానులు అందరి లాగే ధనానికి ప్రాముఖ్యం ఇస్తూ ధనం వెనకాల పడతారు. వాడికి ఎంత ఉంది నాకు ఎంత ఉంది? వాడు ఎంత సంపాదించాడు? వీడు ఎంత సంపాదించాడు? ఇవే మాటలు ఉంటాయి. కానీ ఆత్మజ్ఞానికి ఈ ఆలోచనలు ఉండవు, ఇంకా సంపాదించాలనే కోరిక ఉండదు, అది కావాలి! ఇది కావాలని! ఉండదు. అవసరాలకి పరిమితం అవుతూ ఉంటారు, కోరికలు అదుపు లో ఉంటాయి, తృప్తిగా ఉంటాడు, తన మనసును స్వాధీనంలో ఉంచుకుంటాడు.

ఈ లక్షణాలన్నీ సామాన్యుడిలో ఉండవు. ఒకవేళ మీలో ఆ లక్షణాలు ఉంటే కచ్చితంగా మీరు జ్ఞానులని గుర్తుపెట్టుకోండి. ఇది ఎవరికి సాధ్యం అంటే మనసు స్వాధీనం చేసుకున్న వాడికి. అంటే అదుపు చేసుకున్న వాడికి. అంటే ధ్యానంలో కూర్చోగానే ఐదు నిమిషాల్లో మీ ఆలోచనలు ఆగిపోతే మీ మనసు మీ అదుపులోకి వచ్చినట్టు. ఎప్పుడైతే మనసు మీ అదుపులోకి వచ్చిందో అన్నిటినీ మీరు అదుపు చేసుకున్నట్టే. అంతే కాదు అరిషడ్ వర్గాలు అన్నిటి మీద మీకు అదుపు వచ్చినట్టే లెక్క.

అంటే కోరికలు, కోపం, పిసినారితనం, అన్నిటిమీద వ్యామోహం, గర్వం, అసూయ లాంటి మనసు యొక్క లక్షణాలు అన్నీ అదుపులో ఉంటాయి.

అంటే అవసరమైన చోటఉపయోగిస్తారు, అవసరం లేని చోట ఉపయోగించరు. కాని అజ్ఞానులకు ఇవి అదుపులో ఉండవు. అవసరం లేని చోట ఉపయోగించి ఎంతో నష్టపోతారు. అందుచేత ప్రతి ఒక్కరూ ఆ స్థితి సంపాదించడానికి ధ్యాన సాధన పెంచుకుంటూ, ఆహార నియమాలు పాటిస్తూ ఎదగాలి.

## ::9::

## ఆత్మజ్ఞానికి త్రికరణ శుద్ధి ఉంటుంది

ధ్యాన సాధన చేసేవాళ్ళు వారి ప్రవర్తన మీద కాస్త దృష్టి పెట్టాలి. ఆత్మజ్ఞానికి త్రికరణ శుద్ధి ఉంటుంది, సామాన్యులకు త్రికరణ శుద్ధి ఉండదు. అంటే ఆలోచించే దానికి, మాట్లాడేదానికి తేడా ఉంటుంది, మాట్లాడేదానికి, చేసేదానికి తేడా ఉంటుంది. కానీ ఆత్మజ్ఞాని ఏదైతే ఆలోచిస్తాడో అదే మాట్లాడతాడు, ఏదైతే మాట్లాడతాడో అదే చేస్తూ ఉంటాడు. దీనినే త్రికరణశుద్ధి అంటారు.

అన్నమాచార్యుల వారు **"త్రికరణ శుద్ధి కలిగిన వారిని లోకము మెచ్చుతుంది, దేవుడు మెచ్చుతాడు"** అన్నారు.

దీనిని బట్టి దేవుడు మెచ్చాలి అంటే ఎవరికైనా త్రికరణ శుద్ధి ఉండాలి. పత్రి గారిని మనం గమనించినట్లయితే ఆయన దగ్గరికి వచ్చినవాళ్ళు పలకరిస్తూ ఉంటారు. కారణం ఎవరి సంగతి అయినా తెలియాలి అంటే వాడి మాటను బట్టి వాడు ఏ స్థితిలో ఉన్నాడో? వాడు ఎలాంటివాడో? ఆయనకు అర్థమవుతుంది. ఎందుచేతనంటే వాడి ఆలోచనలు ఆయన తెలుసుకోగలడు. అందుచేత వాడు ఆలోచిస్తున్నదే చెప్తున్నాడా? ఇంకో రకంగా చెప్తున్నాడా? అన్నది ఆయన చూసుకుంటాడు. వాడు ఏం ఆలోచిస్తున్నాడో! అదే చెప్తే కనుక ఆయన అలాంటి వాళ్ళని చూసి చాలా ఇష్టపడతాడు, తేడా ఉంటే వాడిని అవతలకి పొమ్మంటాడు.

కాని ఒకరిని రమ్మని, ఇంకొకరిని పొమ్మనడం అర్థం కాదు. ఆయన త్రికరణశుద్ధి లేని వారంటే ఇష్టపడడు. అందుచేత ఆయన దగ్గరికి వెళ్ళేవారు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి.

సహజంగా ఈ స్థితి అంటే త్రికరణ శుద్ధి చిన్న పిల్లల్లో ఉంటుంది. వాళ్ళు ఏది అనుకుంటారో, వెంటనే అమాయకత్వం తోటి అదే చెప్పేస్తారు.

వారి దగ్గర ఏం మాయ ఉండదు. సహజంగా ఎవరి ఇంటిలోనైనా ఇది చూస్తూవుంటాం.

మీ చిన్నబాబు ఇంటికి వచ్చిన వారు మీ డాడీ ఉన్నాడా? అని అడిగితే! వీడు లోపలికి వెళ్ళి డాడీ నువ్వు ఉన్నావా? లేదా? అని అడగమన్నారు అంటాడు. లేనని చెప్పరా! అంటాడు. అప్పుడు వాడు ఏమంటాడంటే? లేనని చెప్పమన్నాడండి అంటాడు. అంటే లేదండి అనరు, లేనని చెప్పమన్నాడు అంటాడు.

దాని అర్థం ఏమిటంటే వాడు ఉన్నది దాచుకోడు, జరిగింది మార్చడు, ఉన్నది ఉన్నట్టుగా చెప్తాడు, అదే త్రికరణ శుద్ధి అంటే. అలా ఎవరైతే ఉంటారో వారు జ్ఞానం పెంచుకున్నట్టే లెక్క. అందుచేత మీలో కూడా తేడా ఉంటే మీ అంతరాన్ని అంటే మనసును శుద్ధి చేసుకోవాలి, నిర్మలంగా ఉంచుకోవాలి. దానికి తీవ్ర ధ్యానసాధన చెయ్యాలి, సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి. అలా చేసినప్పుడు ఎవరైనా సరే వారి మనస్సును నిర్మలం చేసుకుంటారు.

తన లోపం ఏమిటో తెలుసుకున్నవాడు దాన్ని సరిచేసుకునే ప్రయత్నం చేస్తాడు, అలాంటి వాడే గొప్పవాడు. అందుచేత మిమ్మల్ని మీరు సంస్కరించు కోవాలి, మీ ప్రవర్తన మార్చుకోవాలి. మీ మాట పద్ధతి మార్చుకోవాలి, మీ ఆలోచనా విధానం మార్చుకోవాలి.

అందుచేత ఆత్మజ్ఞానులకి, సామాన్యులకి దేహ ధర్మాలు ఒకే రకంగా ఉంటాయి, కాని ప్రవర్తన, మాటలు, చేతలు చాలా వ్యత్యాసం ఉంటుంది. అజ్ఞానులకు త్రికరణ శుద్ధి ఉండదు, కాని జ్ఞానులకు ఉంటుంది.

అందుచేత ఆత్మజ్ఞానులకి, సామాన్యులకి, అంతరంలో ఊహించలేనంత తేడా కనిపిస్తూ ఉంటుంది.

## ::10::

## "ఆత్మజ్ఞానం పొందిన వారు దేనిని వృధా చేయరు"

పత్రిగారిని గమనిస్తే ఇది బాగా అర్థమవుతుంది. అజ్ఞాని ప్రతీది వృధా చేస్తాడు, ఆత్మజ్ఞాని దేనిని వృధా చేయడు. అంటే సమయం, వాక్కు, పని చేసే శక్తి, చూసే శక్తి, వినే శక్తి అలాగే ధనం కానీ, ఆహారం కానీ, ఆఖరికి త్రాగే నీటిని కానీ దేనిని వృధా చేయరు. పత్రి గారు గొప్ప బ్రహ్మాజ్ఞాని, ఆయన గొప్ప స్థితిలో ఉన్నారు. ఆయన్ని చూస్తే ఇవన్నీ మనకు అర్థమవుతాయి, ముఖ్యంగా సమయాన్ని అన్నిటికంటే విలువైనదిగా భావిస్తారు.

పరలోకాల్లో ఉండే ఆత్మలమైన మనం, పరలోకంలో ఉన్నతి కోసం ఈ లోకానికి వచ్చాం. వచ్చి ఆత్మ ఉన్నతికి కావలసిన పనులన్నీ చేసుకోవాలి. అంటే ఇక్కడకి దేనికోసం వచ్చామో ఆ పనులు చేయాలి. ఆ పనులు కాకుండా ఇంకే పని చేసినా మీ సమయాన్ని మీరు వృధా చేసుకున్న వారు అవుతారు. కాని కొంతమంది ఆ సమయాన్ని దుర్వినియోగం చేస్తారు. అంటే ఇతరులును హింసించడానికి, మోసగించడానికి, బాధించడానికి, నష్టపరచడానికి, కష్టపెట్టడానికి ఉపయోగిస్తారు. కాని ఎవరు అయితే సమయాన్ని వృధా చేయకుండా ఆత్మ లాభాలకు, ఆత్మజ్ఞానానికి ఉపయోగిస్తారో! వారు సమయాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు.

ప్రతి ఒక్కరికి ప్రకృతిచే తమకు ఇవ్వబడిన వాటిని ఉపయోగించుకోవడానికి ఇవ్వబడ్డాయి. కాని లోకంలో వాటిని మూడు రకాలుగా ఉపయోగిస్తారు. కొంతమంది సద్వినియోగం చేసుకుంటారు, కొంతమంది నిర్వినియోగం చేస్తారు, ఇంకా కొంతమంది దుర్వినియోగం చేస్తారు.

దుర్వినియోగం చేసిన వాళ్ళు చాలా నష్టపోతారు. నిర్వినియోగం చేసేవాళ్ళు అంటే వృధా చేసుకున్న వాళ్ళు అవుతారు, తీసుకున్న జన్మని కూడా వృధా చేసుకుంటారు. సద్వినియోగం చేసుకున్న వాళ్ళే సరిగ్గా ఉపయోగించు

కున్న వాళ్ళు అవుతారు.

అందుచేత జ్ఞానులు వారికి ఇవ్వబడిన దేన్ని వృధా చేయరు, అన్నిటిని ఆత్మ కోసమే ఉపయోగిస్తారు, ఒక్క క్షణం వృధా చేయరు. కారణం సమయం విలువ వాళ్ళకి తెలుసు, ఆ విలువ తెలియని వాళ్ళు ఏ సినిమా చూద్దాం, ఏ టీవీ చూద్దాం, ఎలా ఎంజాయ్ చేద్దాం అనుకుంటూ సరదాల కోసమే జీవితం అనుకుంటూ జీవితాన్ని వృధా చేస్తారు. కానీ పత్రి గారిని చూస్తే , ఆయన ఎంత కష్టపడతారో అర్థంవుతుంది.

ఆయన తపన అంతా ఈ జ్ఞానాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరికీ బోధించాలి. కారణం ప్రపంచంలో అంతా అజ్ఞానంలో ఉన్నారు, అందుకే అంతా దుఃఖంలో ఉన్నారు. అందుకే పత్రిగారు “మీకు వీసమెత్తు బాధ కలిగినా నువ్వు అజ్ఞానంలో ఉన్నట్టే” అన్నారు.

అంటే మీకు చిన్న బాధ కలిగినా మీరు అజ్ఞానంలో ఉన్నారని అర్థం. అదే జ్ఞానవంతుడు అయితే ఎ దుఃఖం ఉండదు. అందుచేత ప్రతి ఒక్కరు దుఃఖంలో నుంచి బయట పడాలి, నాకు ఏ కష్టాలు ఉండకూడదు, నాకు ఏ బాధలు ఉండకూడదు, హ్యాపీగా ఉండాలి అంటే జ్ఞానం సంపాదించుకోవాలి.

ఆ పని మానేసి మిగతా పనులన్నీ చేస్తున్నారు. మరలా కష్టం వస్తే అయ్యో కష్టం అంటాడు, మరి కష్టం అనుకున్నవాడు కష్టాలు రాకుండా ఉండే ప్రయత్నం ఎందుకు చేయడు? ఆ ప్రయత్నం చేయడం అంటే జ్ఞానం సంపాదించుకోవడమే.

మరి జ్ఞానం అంత తేలిగ్గా వస్తుందా? ఏదో ఒకసారి కళ్ళు మూసుకు కూర్చుంటే జ్ఞానం వచ్చేస్తే ఇంకేముంది ఈ పాటికి అందరూ సత్య లోకానికి వెళ్ళిపోదురు. అది అంత తేలికేం కాదు, దానికి ఎంత కష్టపడాలి? ఎంత

కృషి చేయాలి? ఎంత అధ్యయనం చేయాలి? ఎటువంటి సాంగత్యం చేయాలి? అలాగే సాంగత్యం కూడా ఊరికే ఒకసారి వింటే సరిపోదు.

అందుకే శంకరాచార్యుల వారు శ్రవణము, మననము అన్నది చాలా ముఖ్యం అని చెప్పారు. తెలుసుకున్నది మళ్ళీ తెలుసుకుంటూ ఉండాలి, మననం చేసుకోవాలి. అందుచేత ఏది వృధా చేయకూడదు. సమయాన్ని అవసరాల కోసం ఉపయోగించుకొని, మిగతా సమయాన్ని పూర్తిగా ఆత్మజ్ఞాన సంపాదన మీదే కేంద్రీకరించాలి.

అలాగే వాక్కు కూడా వృధా చేయద్దు అంటారు పత్రి గారు. అంతేకాదు తినే ఆహారం కూడా వృధా చేయకూడదు అంటారు.


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

## ::11::

## "ఆత్మజ్ఞానికి నాది, నీది, ఇతరులది అన్న భావం ఉండదు"

ఆత్మజ్ఞానికి నాది, నీది ఇతరులది అన్న భావం ఉండదు అంటే ఏది ఎవరిది కాదు, కారణం సమస్తమూ ఆ భగవంతునిదే అని తెలుసుకోవాలి.

ఈ విషయమే షిరిడీ బాబా ఈశావాశ్య ఉపనిషత్తులోని శ్లోకం వివరిస్తూ చెప్పడం జరిగింది.

**శ్లో॥ ఈశావాశ్య మిదం సత్యం యత్కించ జగత్యాం జగత్.**
**తేన త్యక్తేన భుంజిధా మాగ్రుద: కస్య సిద్ధనం. (81-97)**

తా:- అఖిల బ్రహ్మాండంలోని జడ, చైతన్య స్వరూపా లన్ని ఈశ్వరునిచే వ్యాపించి ఉన్నాయి.

అంతా పరబ్రహ్మ కాబట్టి ఎవరికి ఏది లభించినా, ఉన్నా అది ఈశ్వరునిదేనని, ఈశ్వరుని నుంచి లభించిందని తెలుసుకోవాలి.

అందుచేత ఈశ్వరుని నుంచి లభించే ఐశ్వర్యాన్ని త్యాగ పూర్వకంగా అనుభవించాలి, పంచాలి, ఏ రకమైన లోభాన్ని, మోహాన్ని పెట్టుకోకూడదు, ఎవరిది ఆశించకూడదు, అపహరించకూడదని షిరిడి బాబా వివరణ ఇచ్చారు.

సహజంగా ఆత్మజ్ఞానం లేని వాళ్ళు తనకు ఉన్నవన్నీ తనవే అనుకుంటాడు, వాడికి ఉన్నది, సంపాదించింది వాడిదే అనుకుంటాడు.

చివరికి అంతా ఆ పరబ్రహ్మదే ఎవరిది ఏది లేదు అందరూ ఉత్త చేతులతో వచ్చారు. మళ్ళీ ఉత్త చేతులతో వెళ్ళిపోవాల్సిందే, పట్టికెళ్ళడానికి ఏమి ఆస్కారం లేదు. ఊరికే ఉన్నన్నాళ్ళు నాది, నాది అనుకుంటాడు. అనుకోవడమే కానీ పట్టికెళ్ళేది ఏమి ఉండదు, ఆలోచించండి పట్టికెళ్ళలేనిది తనది ఎలా అవుతుంది? వాటి మీద మమకారం ఎందుకు? వాటి కోసం తప్పులు, పాపాలు చేయడం ఎందుకు?

విచిత్రం ఏంటంటే నాది, నాది అనుకని, వాటి కోసం ఎన్నో తప్పులు,

పాపాలు చేస్తారు. విచిత్రం ఏంటంటే వేటి కోసం అవుతే తప్పులు, పాపాలు చేస్తారో! అవేవి వీడికి కూడా రావు. ఏవి వస్తాయి అంటే వీడు చేసిన తప్పులు, పాపాల ఫలితమే వీడి కూడా వస్తుంది. ఎంత విచిత్రమో చూడండి అలాగే నా సంసారం అంటారు, నా పిల్లలు అంటారు, అలా నా... నా... అన్నా ఎవరూ రారు. కాని వాళ్ళ మీద మమకారంతో చేసిన తప్పులు ఏమైనా ఉంటే అవి వస్తాయి.

ఇది అర్థం కాక తానేదో గొప్పగా చేస్తున్నట్టు, గొప్ప పనులు చేస్తున్నట్టు నా బాధ్యత అంటూ, కూడా రానివన్నీ పోగేసుకుంటూ వాటి కోసం ఆరాట పడుతూ, ఎన్నో తప్పులు చేసి చివరికి అవే కూడా తీసుకువెళ్తారు. ఇదే లోకంలో ఉన్న విచిత్రం.

ఎవరి కోసం చేస్తారో వాళ్ళు ఎవరూ రారు, వాళ్ళ కోసం చేసినవే కూడా వస్తాయి. ఇంకొక విచిత్రం ఏమిటంటే? కుటుంబం కోసం అంటాడు బాగా సంపాదిస్తున్నాను అంటాడు. సంపాదించేది ఎలా సంపాదిస్తాడు అంటే అధర్మంగా, అన్యాయంగా, అక్రమంగా సంపాదిస్తాడు.

తప్పులు, పాపాలు చేసి వీడు సంపాదించింది అందరూ అనుభవిస్తారు. అనుభవిస్తారు కాని ఆ పాపాలు ఏమైనా వీళ్ళు పంచుకుంటారా? అంటే ఎవ్వరు పంచుకోరు. చూడండి ఎంత విచిత్రం ఎవరి కోసం ఈ పాపం పోగేశాడో! ఆ పాపంలో వాటా పంచుకుంటాడా? అంటే పంచుకోడు.

కాని వీడు ఈ ప్రపంచంలో సంపాదించింది మటుకు అంతా పంచుకుంటారు. మరి వాల్మీకి మహర్షి జీవితంలో చూస్తే ఇది మనకు అర్థమవుతుంది. ఆయన చాలా కిరాతకుడు చాలా తప్పులు, హత్యలు అన్నీ చేసేవాడు నారదుడు ఎదురుపడి ఎందుకు పాపాలు చేస్తున్నావు? అని అడిగాడు.

అంటే నా భార్యను పోషించడానికి అన్నాడు. అయితే నువ్వు నీ భార్య దగ్గరికి వెళ్ళి ఆవిడ కోసం ఇన్ని తప్పులు, పాపాలు చేస్తున్నావ్ కదా?

వాటిని ఏమైనా పంచుకుంటుందేమో అడుగు అన్నాడు. అలా అడిగితే ఆవిడ నాకు సంబంధం లేదు, నిన్ను ఏమన్నా చేయమన్నానా? నువ్వు ఏది తేస్తే అదే నేను తీసుకుంటాను, నిన్ను పాపాలు చేసి తెమ్మని నేనేమి చెప్పలేదు అంది. అప్పుడు రత్నాకరుడుకి బుర్ర తిరిగింది.

వెళ్ళి నారదుడుల వారి కాళ్ళ మీద పడినప్పుడు, ఇంక అలాంటి పనులు చేయకు ధ్యానం చేసుకో అన్నాడు. రత్నాకరుడు ధ్యానం చేసి మెల్లిగా వాల్మీకి మహర్షి అయిపోయాడు.

కాని ఆత్మజ్ఞానం లేకపోతే ఈ భావం ఉంటుంది. నాదని, నీదని, ఇతరులదని ఈ భావం ఉన్నప్పుడు చాలా దుఃఖం కూడా వుంటుంది. వాడికి ఎక్కువ ఉంటే నాకు తక్కువ ఉందని, చాలా చిన్నతనం, అంతేకాదు తనకి ఎక్కువ ఉండి, వాడికి తక్కువ ఉంటే అహం కారం ఇలాంటివి ఎన్నో రకాలైనటువంటి, ఉండకూడని లక్షణాలన్నీ ఉంటాయి. అలాగే వాడిని నేను మించిపోవాలని చేయకూడని పనులు చేయడం అవసరానికి మించి ఈ రకంగా తప్పులు చేయడం ఇవన్నీ చేస్తూ ఉంటారు.

కానీ ఆత్మజ్ఞానికి ఇదేది నాది కాదు, కూడా రాదు, ఇది అంతా పరమాత్మదే! అని చెప్పి అవసరాలకు పరిమితమై ఉన్న దానితో తృప్తి పడి, తాను చేయవలసింది ఏమిటో తెలుసుకుని దాని మీద దృష్టి పెడతాడు, కానీ అన్నిటి మీద దృష్టి పెట్టడు.

పత్రి గారు 'వ్యవస్థ మారదు, వ్యవస్థలో ఉన్నవాళ్ళు మారుతూ ఉంటారని చెప్పారు. అలాగే ఈ భూమి మారదు, వచ్చేవాళ్ళు, వెళ్ళేవాళ్ళు మారతారు.

## ::12::

## “ఆత్మజ్ఞానం పొందినవారు విమర్శలు పట్టించుకోరు వాటికి ప్రతిస్పందించరు”

ఆత్మజ్ఞానం పొందినవారు విమర్శలు పట్టించుకోరు. చూడండి మిమ్మల్ని ఎవరైనా విమర్శించినప్పుడు మీరు దానికి రియాక్ట్ అయినా, ప్రతిస్పందించినా మీరు బాధపడుతున్నట్టే. అంటే ఇంకా మీలో జ్ఞానం పెరగలేదనే లెక్క.

మీరే కనుక దాన్ని అసలు లెక్కే చేయకపోతే మీరు జ్ఞానులే. అందుచేత ఎవరైనా మిమ్మల్ని విమర్శించనివ్వండి, తిట్టనివ్వండి, ఏం చేయనివ్వండి దాన్ని పట్టించుకోకూడదు.

మరి ఈ విషయం బుద్ధుడి నుంచి తెలుసుకోవాలి.

బుద్ధుడు ఒకసారి భిక్ష కి వెళ్ళినప్పుడు ఎవడో తిట్టడం మొదలు పెట్టాడు. బుద్ధుడు తిట్టనిచ్చి తెట్టనిచ్చి వాడు ఆగిపోయాక అడిగాడు.

“బాబు నువ్వు భిక్ష వెయ్యడానికి తీసుకొస్తావు, నేను తీసుకోకపోతే అది ఎవరికి చెందుతుంది?” అన్నాడు బుద్ధుడు. అప్పుడు వాడు మీరు తీసుకోక పోతే అది నాకే చెందుతుంది అన్నాడు. అప్పుడు బుద్ధుడు ఇప్పుడు నువ్వు ఇంతసేపు ఇన్ని తిట్లు తిట్టావు కదా? వాటిని నేను తీసుకోకపోతే అవి ఎవరికి చెందుతాయి? అన్నాడు. అప్పుడు వాడికి బుర్ర తిరిగిపోయి బుద్ధుడి కాళ్ళ మీద పడిపోయాడు.

దీనిని బట్టి తిట్లకు ప్రతిస్పందిస్తే అవి మీరు తీసుకున్నట్టు, ప్రతిస్పందించకపోతే మీరు తీసుకోనట్టు. అందుచేత మీరు ఆ స్థాయికి ఎదగాలి.

అందుచేత ఎంతసేపు అనుభవాలు, ఆ మాస్టర్ కనిపించాడు, ఈ మాస్టర్ కనిపించారు, ఆయన సందేశం వచ్చింది, ఇవి ముఖ్యం కాదు, మీలో ఇటువంటి మార్పులు రావాలి.

## ::13::

## "ధ్యాన సాధనా మార్గంలో ఉంటే, వారికి తెలియకుండానే మెల్లి మెల్లిగా  జ్ఞానం పెరుగుతూ ఉంటుంది."

ధ్యానం యొక్క గొప్పతనం, లాభాలు తెలుసుకుని ఇప్పుడు చాలా మంది ధ్యానం చేస్తున్నారు. అలా ధ్యానం చేసేకొద్దీ వారిలో  జ్ఞానం పెరుగుతుంది. జ్ఞానం పెరిగేకొద్దీ వారిలో ఎంతో మార్పు వస్తుంది, వాళ్ళ ప్రవర్తన, మాట,  ఆలోచనా విధానం, చేసే పనులు, చేసే సేవలు చాలా మారుతూ ఉంటాయి. అందుచేత ఆ రకమైన మార్పులు మీలో వస్తే గనుక నిజంగా మీరు ఎంతో ఎదిగినట్టే! మీ సాధన ఫలితం ఇచ్చినట్టే, సత్ఫలితాలు ఇస్తున్నట్టే! గురువు చెప్పినవన్నీ మీరు ఆచరించగలిగితే మీరు చాలా గొప్ప స్థితిలో ఉన్నట్టే, గొప్ప జ్ఞానం సంపాదించుకున్నట్టే!

చాలామంది జ్ఞానం సంపాదించుకోవాలి అంటే ఏం చేయాలి? దేనిని జ్ఞానం అంటారు? లాంటి సందేహం కలగచ్చు. కానీ ఈ రకమైన ప్రవర్తన మీలో ఉంటే మీరు జ్ఞానవంతుల కింద లెక్కే. వశిష్టుల వారు చెప్పిన విషయాలు తెలుసుకుని గుర్తు ఉంచుకోవాలి, జ్ఞానం సంపాదించు కోవాలి, దానికి ధ్యానం చెయ్యాలి.

## ::14::

## "ఆత్మజ్ఞానిలో మెల్లిమెల్లిగా దైవ లక్షణాలు పెరుగుతూ ఉంటాయి."

తీవ్ర ధ్యాన సాధన అంటే మామూలు విషయం కాదు. అనునిత్యం అంటే నిత్యం చేయాలి, ఏదో ఒక వారం రోజులు పట్టు పట్టి చేసి, మళ్ళీ ఒక వారం రోజులు బ్రేక్ ఇచ్చి చేసేది  సాధన కాదు. గుర్తుంచుకోండి మానవుడు మాధవుడుగా అయ్యేదాకా ధ్యాన సాధన కొనసాగించవలసిందే.

చాలామంది ఎంతకాలం చేయాలి? ఎన్నాళ్ళు చేయాలి? ఎంతసేపు చేయాలి? అని అడుగుతూ ఉంటారు. కొన్నాళ్ళు చేసి ఇక చాలేమో అనుకుంటారు. విచిత్రం ఏమిటంటే డబ్బు సంపాదించడంలో మాత్రం సరిపెట్టరు, ధ్యానం చేయడంలో సరిపెడదాం అని చూస్తారు. అంటే ధన సంపాదనలో తృప్తి ఉండదు, ధ్యాన సాధనలో తృప్తి పడిపోతారు!

ఎలాంటి మార్పులు వస్తాయి? అంటే నీలో లోపాలు తొలగిపోతూ ఉంటాయి. దైవ లక్షణాలు ఒకోటి ప్రవేశిస్తూ ఉంటాయి. అలాగా మెల్లి మెల్లిగా వారిలో దైవలక్షణాలు పెరుగుతూ ఉంటాయి. చేయకూడని పనులు తగ్గుతూ ఉంటాయి, చేయవలసిన పనులు పెరుగుతూ ఉంటాయి. ఆ రకంగా మీలో మార్పు వచ్చిందా? లేదా? అన్నది  చూసుకోవాలి.

అటువంటి మార్పులు మీలో ఆత్మజ్ఞానం పెరిగేకొద్దీ వస్తూ ఉంటాయి.

## ::15::

## "ఆత్మజ్ఞానులకు చిత్తం నిశ్చలంగా, నిర్వికారంగా ఉంటుంది"

ఆత్మజ్ఞానం పొందిన వారి ప్రవర్తన ఎలా ఉంటుంది అన్నది చాలా చాలా ముఖ్యం. ఎందుకంటే అందరూ ఆత్మలే. అందుచేత ఆత్మకు సంబంధించిన జ్ఞానం అందరూ సంపాదించుకోవాలనే చూస్తారు. దానికోసం ధ్యానం చేస్తున్నారు, పుస్తకాలు చదువుతున్నారు, సాంగత్యం చేస్తున్నారు, సేవలు కూడా చేస్తున్నారు.

మీరు ఏ స్థితిలో ఉన్నారు? ఏ స్థాయిలో ఉన్నారు? జ్ఞానం ఏమైనా సంపాదించుకున్నారా? అసలు ఏమి సంపాదించుకోలేదా? అక్కడే ఉన్నారా? అన్న విషయాల మీద కొంత అవగాహన ఉండాలి. ఎందుచేతనంటే ఈ విషయాల మీద అవగాహన లేకపోతే, మీరు చేసే సాధనలో ఎక్కడో లోపం ఉందని లెక్క, దాన్ని సరిచేసుకోవాలి! లేకపోతే చేసిన సాధనలు, పడిన కష్టం అంతా వృధా అవుతుంది. మరి ఇది ఎలా తెలుస్తుంది అంటే ఆ విషయమే యోగ వాశిష్టంలో వశిష్టుల వారు బోధించడం జరిగింది.

వాటిలో మీరు ఎన్ని పాటిస్తున్నారు? లేకపోతే కొద్దిగా పాటిస్తున్నారా? పూర్తిగా పాటిస్తున్నారా? ఇవన్నీ ఒక్కసారి మీరు చెక్ చేసుకుంటే మీకు అర్థంవుతుంది. అన్నీ పాటిస్తూ ఉంటే మీరు మంచి స్థితిలో ఉన్నట్టు, మంచి సాధన చేస్తున్నట్టు, మంచి పురోగతిలో ఉన్నట్టు, మంచి ఫలితాలు పొందుతున్నట్టు. దాన్ని మీరు కొనసాగించి ఇంకా వృద్ధి చేసుకునే ప్రయత్నం చేయాలి.

వీటిని మీరు మళ్ళీ, మళ్ళీ చదువుకోవాలి. ఏమైనా లోపాలు ఉన్నట్లయితే సరిచేసుకునే ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా మీరు తెలుసు కోవాల్సింది ధ్యానం మానకుండా చేయడం, సార్ చెప్పినట్టు పుస్తకాలు చదవడం కూడా చేయాలి. అలాగే ప్రతిరోజు రాత్రి నిద్రపోయే ముందు ఒక్కసారి మీరు

చేయవలసిన దాంట్లో ఏ పాయింట్లో మీరు వెనక పడ్డారో అన్నది ఒకసారి గుర్తు చేసుకుని వాటిని సరిచేసుకునే ప్రయత్నం చేయాలి.

అలాగే ఉదయం లేవగానే మరొక్కసారి గుర్తు చేసుకోవాలి. అలా చేసుకుంటూ ఉంటే కచ్చితంగా మీరు గొప్ప పురోభివృద్ధి సాధిస్తారు. మరి భూమి మీదకి వచ్చిందే దానికోసం. మీరు పడే శ్రమ అంతా దానికోసమే.

గుడ్డిగా వెళ్ళకూడదు, పత్రి గారు చెప్తారు గుడ్డెద్దు చేలో పడినట్టు అని. ఏమవుతుందో దానికే తెలియదు, ఎక్కడ పడుతుందో తెలియదు. ఏ కంచెలో పడుతుందో! ఏ గోతిలో పడుతుందో! అలా ఉండకూడదు. మరి చూపున్న ఎద్దులాగా ఉండాలి. అందుచేత అన్నిటికంటే గొప్ప మార్గమైనటువంటి ఆధ్యాత్మిక మార్గంలో ధ్యాన మార్గంలో, జ్ఞాన మార్గంలో పయనించండి.

మీ కంటే గొప్పవాళ్ళు ఎవరు లేరు. అసలే ఈ మార్గంలో ఉండే వాళ్ళే చాలా తక్కువ. ఈ జ్ఞానం అందరికీ అర్థం కాదు. చెప్పినా వినని వాళ్ళ గొడవ మనకి అవసరం లేదు అంటారు పత్రి గారు. వారు కొన్ని జన్మలకి వారే వస్తారు. వారి గురించి మనమేమి ఆలోచించవలసిన అవసరం లేదు, మీ సాధన మీరు కొనసాగించాలి.

దేహ ధర్మాలు సామాన్యులకు ఎలా ఉంటాయో! ఆత్మజ్ఞానులకికూడా అదేవిధంగా ఒకేలా ఉంటాయి.

కానీ ఆత్మజ్ఞానుల చిత్తం మాత్రం నిశ్చలంగా, నిర్వికారంగా ఉంటుంది. అంటే ఆత్మజ్ఞానులకు సామాన్యులకు దేహ ధర్మాలు ఒకే విధంగా ఉన్నా ఆ దేహంలోని చిత్తం మాత్రం నిశ్చలంగా, నిర్వికారంగా ఉంటుంది. అంటే బాహ్యంగా చేసే పనులు అంటే ఆహారం తీసుకోవడం, కాలకృత్యాలు, వస్త్రాధారణ, నీరు త్రాగడం, నిద్ర లాంటివి ఇద్దరికీ ఒకే రకంగా కనిపిస్తాయి. వాళ్ళు ఏం చేస్తుంటారో వీళ్ళు అదే చేస్తుంటారు, పెద్ద తేడా ఏమీ ఉండదు.

వాళ్ళు చూస్తూ ఉంటే వీళ్ళు చూస్తూ ఉంటారు, వారు మాట్లాడితే,

వీళ్ళు మాట్లాడతారు. ఇవన్నీ దేహ ధర్మాలు కానీ అంతరంలోనే తేడా ఉంటుంది. సామాన్యులకు అంతరం చంచలంగా, వికారంగా ఉంటుంది. కానీ ఆత్మ జ్ఞానులకు నిశ్చలంగా, నిర్వికారంగా ఉంటుంది. అందుచేత ఇద్దరి ప్రవర్తనలో చాలా వ్యత్యాసం ఉంటుంది.

ఆత్మజ్ఞానుల భావం శుద్ధంగా ఉండి, పవిత్రంగా ఉండడం వల్ల వారికి ఫలితం మంచిగా ఉంటుంది. అశుద్ధంగా, అపవిత్రంగా ఉంటే ఆ ఫలితం రాదు. సామాన్యులు ఏమి జరిగినా చలించిపోతారు కాని ఆత్మజ్ఞానులు చలించరు.

ఆత్మజ్ఞానులు ద్వందాల్లో సమస్థితి పాటిస్తారు. అలాగే ద్వేషంలో కానీ, అసూయలో కానీ, క్రోధంలో కానీ ఇలా వేటిలో చూసినా వారికి, సామాన్యులకి చాలా తేడా ఉంటుంది. అలాగే మానావమానాల్లో, సుఖ దుఃఖాల్లో గెలుపు ఓటమల్లో, లాభ నష్టాల్లో చూస్తే ఆత్మజ్ఞానులు సమస్థితిలో ఉంటారు, సమస్థితి పాటిస్తూ ఉంటారు, చలించరు. కానీ సామాన్యులు చలించిపోతారు.

సామాన్యులు లాభం వస్తే పొంగిపోతారు, నష్టం వస్తే కుంగిపోతారు, అవమానం కలిగితే భరించలేరు, సన్మానం కలిగితే పొంగిపోతూ ఉంటారు, కానీ ఆత్మజ్ఞాని దేనికీ చలించడు, అదే ఇద్దరికీ తేడా. ఆ రకంగా మీరు ఉన్నారా? లేదా? అన్నది చూసుకోండి. ఆ రకంగా మీరు ప్రవర్తించగలిగితే మీరుకూడా ఆత్మజ్ఞానం పొందినట్టే. కారణం వారి మనసు శుద్ధే కాదు, శూన్యంగా ఉంటుంది. కాని సామాన్యులకి మనసు శుద్ధి కాదు. అందుచేత ప్రవర్తనలో చాలా తేడా ఉంటుంది. అదే వశిష్టుల వారు చెప్తున్నారు.

## ::16::

## “ఆత్మజ్ఞానికి శిలలు కూడా మిత్రులే, వన వృక్షాలు కూడా బంధువులే. వనం మధ్యలో ఉన్నప్పుడు మృగాలు కూడా సొంత వారిలా కనిపిస్తాయి, సమస్తము ఆ భగవంతుడే అని తెలుసుకున్నవాడు ఆత్మజ్ఞాని”

ఆత్మజ్ఞానులకి శిలలు కూడా మిత్రులే, వనవృక్షాలు కూడా బంధువులే వనం మధ్యలో ఉన్నప్పుడు మృగాలు కూడా సొంత వారిలా కనిపిస్తాయి అన్నారు వశిష్టులవారు. దీనిని బట్టి ఆత్మజ్ఞాని అంటే సమస్తము ఆ భగవంతుడే అని తెలుసుకున్నవాడు అని అర్థం అవుతుంది.

అంటే “అంతా నేనే, నేనే అంతా” అని పత్రి గారు చెప్తూ ఉంటారు. అందరూ ఏ స్థాయికి ఎదగాలి అంటే “అంతా నేనే, నేనే అంతా” అన్న స్థాయికి ఎదగాలన్నారు. అంతా నేనే అంటే ఇంక ఎవరు బయట వాళ్ళు? అంతా మన స్నేహితులే, మన బంధువులే అవుతారు.

అలాంటి ఆత్మజ్ఞానులు అడవిలో ఉన్నప్పుడు ఆ మృగాలు కూడా సొంత వారిలా వారికి కనిపిస్తాయి. అందుకే వాటి వల్ల వీళ్ళకి ఏ హాని జరగదు. అందుకే ఆ ఋషులు, మహర్షులు అడవుల్లో ఉన్నా వారు నిశ్చింతగా సాధనలు, తపస్సులు చేసుకుంటారు. వారిని ఏ క్రూర మృగాలు, సర్పాలు ఏవీ హనిచేయవు, వారి జోలికి రావు. అవి ఉన్నా వాళ్ళు నిశ్చింతగా, నిర్భయంగా జీవిస్తూ ఉంటారు. వారు ఆ స్థితిలో ఉన్నారు.

కానీ గుర్తు పెట్టుకొండి ఏ జంతువుకైనా సరే మానవుని కంటే గ్రహించే శక్తి ఎక్కువగా ఉంటుంది. వాటి ఇంద్రియాలు చాలా శక్తివంతంగా ఉంటాయి. అవి మొట్టమొదట ఏ మానవుడైనా తారసపడితే వాడి కళ్ళలోకి చూస్తాయి. కారణం అసలు వీడు ఏ ఉద్దేశంలో ఉన్నాడు? నాపై దాడి చేసే అభిప్రాయంలో ఉన్నాడా? లేదా? అని చూసుకుంటాయి. ఎదురైనవాడు హాని

చేసే అభిప్రాయంలో ఉంటే వెంటనే దాడి చేస్తాయి, లేకపోతే ఏమీ చెయ్యవు.

సహజంగా వాడి లోపల కనుక ఇదేదో నన్ను చంపేటట్టుగా ఉంది ఇది నన్ను కాటేసేటట్టుగా ఉంది, దీన్ని ఏదో రకంగా మనం చంపాలి, చంపక పోతే అది మనల్ని చంపేస్తుంది అనేటువంటి ఆలోచనలతో కర్ర కోసం, లేకపోతే కత్తి కోసం అంటూ ఆలోచిస్తూ ఉంటే దానికి అర్థమవుతుంది. ఓహో! వీడు నా మీద దాడి చేసేటట్టు ఉన్నాడని వాడికంటే ముందు అది దాడి చేస్తుంది. ఇది అజ్ఞాని విషయంలో జరిగేది.

కారణం అజ్ఞాని అన్నీ వేరు, వేరు అనుకోవడమే. కాని జ్ఞాని అంతా ఒకటే అనే భావంలో ఉంటాడు.

పత్రి గారు  వారి గురువుగారైన సదానందయోగిగారి గురించి చెప్పారు. ఆయన కొంతమందిని తీసుకొని అడవులోకి వెళ్ళి అక్కడ కూర్చుంటే రెండు పులులు వస్తున్నాయట! వాటిని చూసి అందరూ పారిపోయారట, కాసేపటికి అవి దగ్గరికి రాగానే ఆయన వాటితో చాలాసేపు సంభాషించిన తరువాత మళ్ళీ అవి వెళ్ళిపోయాయట.

సదానందయోగి గారు వాటిని పంపేసిన తర్వాత, వాళ్ళందరినీ పిలిచి ఎందుకు పారిపోయారు? అంటే అమ్మ బాబోయ్ క్రూర మృగం కదండీ! మమ్మల్ని చంపేస్తాయి కదా! అన్నారట వాళ్ళూ. అప్పుడు ఆయన అవి మన మిత్రులు మనతో సంభాషించడానికి వచ్చాయి, మీరు అనవసరంగా పారి పోయారు. తెలుసుకోండి  ప్రాణం ఉన్న  జాతి అంతా ఒక్కటే అని. ఆంటే అంతా ఒక్కటే అన్నది తెలుసుకోవాలి.

అందుకే వశిష్టులవారు  శిలలు మిత్రులే, వన వృక్షాలు కూడా బంధువులే, వనం మధ్యలో ఉన్నప్పుడు క్రూర మృగాలు కూడా సొంత వారిలాగే కనిపిస్తూ ఉంటాయి అన్నారు.

భగవద్గీతలో చూస్తే  ఈ విషయం మనకి అర్థమవుతుంది.

శ్లో॥ విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః ॥ (భ. గీ.5-18)

తా :- విద్యా, వినయం కలిగిన బ్రాహ్మణుడు, గోవు, ఏనుగు, కుక్క మాంసం వండుకొని తినేటటువంటి చండాలుడు, వీళ్ళందరినీ సమ దృష్టితో ఒక్కటిగా చూసే వాడే పండితుడు.

ఇక్కడ పండితుడు అంటే జ్ఞానంలో పండినవాడు అని అర్థం. ఇవి వింటున్నప్పుడు,చేస్తున్నప్పుడు బానే ఉంటుంది. ఆచరణలోకి వచ్చేసరికి కొంచెం ఇబ్బంది పడుతూ ఉంటారు.

మీకు జ్ఞానం లేకపోతే ఆ రకంగా ప్రవర్తించలేరు, జ్ఞానం ఉంటే కచ్చితంగా అలా ప్రవర్తిస్తారు. దీన్ని బట్టి మీకు జ్ఞానం ఉందా? లేదా? అన్నది తెలుస్తుంది. దీని గురించి ఒక కథ తెలుసుకుందాం.

ఓ గురువుగారు ఒక ఆశ్రమంలో శిష్యులందరికీ ఈ బోధ చేశారట! ఏమని అంటే అన్నీ దైవ స్వరూపాలే, అన్నీ దైవాలే, అంతా దేవుళ్ళే అని బోధ చేశారట.

అది విన్న ఒక శిష్యుడు మరి అంతా దేవుళ్ళు అయితే ఏది మనకు హాని చేయదు కదా అనేటువంటి అభిప్రాయం కలిగింది.

వాడు ఓరోజు ఆ ఊర్లో బజార్లో తిరుగుతూ ఉంటే ఒక ఏనుగుని ఓ మావటి వాడు తోలుకొనివస్తున్నాడు. వీడు దాని ఎదురుగా నుంచున్నాడు. ఆ ఏనుగు దగ్గరకు రాగానే దాని తొండంతో వీడిని ఎత్తి ప్రక్కన పడవేసింది వీడికి ఒళ్లంతా నొప్పులు పుట్టాయి.

అప్పుడు వీడు గురువు గారి దగ్గరికి వెళ్ళి మీరు అన్ని దేవుళ్ళే అందరూ దేవుళ్ళే అన్నారు కానీ ఆ ఏనుగు నన్ను ఎత్తి ప్రక్కన పడేయడం వల్ల దెబ్బలు తగిలాయి. మరి ఎందుకు అది నన్ను బాధించింది? అని అడిగాడు.

అప్పుడు గురువుగారు ఏమన్నారంటే అది కరెక్టే, కానీ ఆ ఏనుగు

పైన ఇంకొక దేవుడు వున్నాడు. వాడు నిన్ను ప్రక్కకి తప్పుకోమంటే నువ్వే తప్పు కోకుండా అక్కడే నుంచున్నావు. అందుకే నీకు దెబ్బలు తగిలాయి, మరి ఆ పై నున్న దేవుడు మాట విని వుంటే నీకు తగలకపోను కదా? అన్నారు.

అందుచేత అర్థం చేసుకోండి. అన్నీ ఒకటే అందరూ దైవ స్వరూపాలే అని తెలుసుకోండి అని వశిష్ఠుల వారు ఈ సందేశం ద్వారా బోధించడం జరిగింది.

**తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే**

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

## ::17::

## “సమస్యలకి కాస్త ప్రాముఖ్యం తగ్గించి ఆత్మకు ప్రాముఖ్యం పెంచితే మెల్లిమెల్లిగా సమస్యలన్నీ అధిగమించగలుగుతారు”

మనమంతా ఎంతో కాలం నుంచి సంత్సరాల తరబడి ధ్యానం చేస్తున్నాం, పుస్తకాలు చదువుతున్నాం, సాంగత్యాలు చేస్తున్నాం, దేనికోసము అంటే! ఆత్మజ్ఞానం పొందడానికి.

పత్రిగారు చెప్పేదంతా ఆత్మ గురించి, ఆత్మజ్ఞానం గురించే. కానీ చాలా మందికి ఏమి చేసుకుంటారు ఆత్మజ్ఞానం అని అనిపించొచ్చు. కానీ మీరు ఆత్మలైనప్పుడు, ఆత్మ గురించి తెలుసుకోవాలి.

ఎంత తెలుసుకుంటే మీకు అంత ఆత్మజ్ఞానం ఉన్నట్టు. మీకు ఆత్మ గురించి ఏమీ తెలియకపోతే మీకు ఆత్మజ్ఞానం అన్నది ఏమీ లేనట్టే లెక్క. కానీ పత్రిగారు ఆత్మ గురించి, ఆత్మజ్ఞానం గురించి ప్రస్తావించకుండా ఉండరు. మరి ఆత్మ జ్ఞానం పొందాలి అంటే నాలుగు విషయాలు చెప్తారు. ముఖ్యంగా ధ్యానం చెయ్యాలి అంటారు.

ఎవరైతే ఆత్మ జ్ఞానాన్ని సంపాదిస్తారో వాళ్ళు కచ్చితంగా జీవితంలో ఎంతో లాభం పొందుతారు. ఆత్మలైన మీరు దేనికోసం అయితే భూమి మీదకు వచ్చి ఈ దేహం తీసుకున్నారో దానిని సాధించినవారు అవుతారు.

చాలా మంది ఏమండీ రోగాలు వున్నాయి. సమస్యలు వున్నాయి. వాటిని చూసుకోకుండా ఆత్మని నేను ఎక్కడ చూసుకోగలను అంటారు. కానీ దేహం గురించి, మనసు గురించి, ప్రాబ్లమ్స్ గురించి ఎన్ని చూసుకున్నా మీరు ఆత్మను పట్టించుకోకపోతే ఈ సమస్యలు పెరుగుతాయి కానీ! తగ్గవు. కానీ ఈ సమస్యలకి కాస్త ప్రాముఖ్యం తగ్గించి ఆత్మకు ప్రాముఖ్యం పెంచితే మెల్లిమెల్లిగా సమస్యలన్నీ మీరు అధిగమించగలుగుతారు.

ఎవరూ కూడా నువ్వు ఆత్మ అన్న విషయం చెప్పలేదు. మరి ఈ విషయం మనకి ఖచ్చితంగా చెప్పింది పత్రిగారే. పత్రిగారు నువ్వు దేహం కాదు, నువ్వు ఆత్మవి అన్నారు. అప్పుడు కొంత అధ్యయనం చేసాను. అపుడు నేను ఆత్మ అన్న సంగతి అర్థమైంది. ఆయన సందేశాలు వింటూ వుంటే మెల్లి మెల్లిగా “నేను దేహం కాదు నేను ఆత్మ అని” అర్థమయ్యింది.

## :18::

## “ఆత్మజ్ఞాని జన్మను వృధా చేసుకోడు.”

ఆత్మజ్ఞానం అనేది ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యం. అందుకే పత్రి గారు ఎన్నో సందర్భాల్లో “ధ్యానం వల్లనే జ్ఞానం” అని చెప్పారు. జ్ఞానం వల్ల కర్మలన్నీ దగ్ధం అవుతాయి, ఎప్పుడైతే కర్మలు లేవో అప్పుడు మోక్షం పొందగలుగుతారు.

అంత గొప్ప స్థితిని ఎలా పొందుతారు? అంటే ఆత్మజ్ఞానం వల్ల. మరి మీరు ఎన్నో సంవత్సరాల నుంచి, ఈ మార్గంలో ఎంతో కృషి చేస్తున్నారు, కష్టపడుతున్నారు, ఎన్నో పుస్తకాలు చదువుతున్నారు, సాధన చేస్తున్నారు. అలాగే ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నారు. దానితో పాటు ఈ ఆత్మ మార్గంలో ఎవ్వరికి తోచింది వారు సేవ చేస్తున్నారు,లోకానికి ఉపయోగపడే పనులు చేస్తున్నారు. మరి ఇన్ని చేస్తూ ఉంటే ఏమైనా జ్ఞానం సంపాదించుకున్నారా? కొద్దిగా అయినా మీకు జ్ఞానం వచ్చిందా? అన్నది మీరు విచారణ చేసుకోవలసిన అవసరం ఉంది.

మీకు ఎంత జ్ఞానం వచ్చింది అని అడిగితే ఏం చెప్తారు చెప్పండి ? చాలామంది జ్ఞానం అంటే ఏంటో కూడా చెప్పలేరు. గొప్ప బ్రహ్మర్షులు అయినటువంటి వశిష్టుల వారు ఓ సందర్భంగా శ్రీరామచంద్రుడికి చేసినటువంటి అద్భుతమైన బోధలే యోగ వాశిష్టం అనే గ్రంథంగా ప్రసిద్ధి చెందింది. భగవద్గీత ఎలాగో, యోగ వాశిష్టంకూడా అలాగే. మరి ఆ గ్రంథంలో ఆయన చెప్పినటువంటి విషయాలే ఇప్పుడు మనం చర్చించుకుంటున్నాం. ఇది చాలా ముఖ్యం, ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

మీరు ఏం చేయండి, లేకపోతే కోరికలు తీర్చుకోండి ఏం చేసినా కొద్దిపాటి జ్ఞానమైన ఈ జన్మలో సంపాదించుకోవాలి. జన్మ తీసుకున్నందుకు

కొద్దిపాటి జ్ఞానం  సంపాదించుకోకపోతే మీ జన్మ వృథా.

చాలామందిని గమనించండి, నేను కోట్లు సంపాదించాను అంటారు, లేకపోతే పెద్ద హీరోని అంటారు, లేకపోతే పెద్ద రాజకీయ నాయకుడిని, సీఎం, ప్రైమ్ మినిస్టర్ అయ్యాను అంటారు.  ఈ విజయం సాధించాను, ఈ మెడల్ వచ్చింది, గిన్నీస్ బుక్ సంపాదించాను అంటారు, కానీ శరీరం వదిలి పైకి వెళ్తే ఏది ఉపయోగపడదు, వీటి వల్ల ఏమి ప్రయోజనం లేదు. జీవితమంతా కష్టపడ్డారు, పడిన కష్టమంతా వృథా అయినట్టు, ఎందుకంటే కొద్దిపాటి జ్ఞానం కూడా వాళ్ళు సంపాదించుకోలేదు.

అందుకే  పత్రి గారు  చెప్తూ ఉంటారు జ్ఞానము పెంచుకోండి అని. అందరిని జ్ఞానవంతులు చేయడానికి ఆయన ఎంతో తపన పడ్డారు. నిద్రాహారాలు లేకుండా  ఎన్నో విషయాలు మనకి అందిచారు. ఆయన ఓ సందర్భంలో ఏం చెప్పారంటే ఈ మానవులు ఎంత మూర్ఖంగా ఉన్నారు అంటూ చైనాలో ఒకతని గురించి చెప్పుకొచ్చారు.

చైనాలో ఒకతనికి పుట్టుకతోటే చిటికివేలు వంకరగా ఉందట. అది అతనికి కొంచెం అసహ్యంగా అనిపించింది. అన్ని వేళ్ళు అందరికీ బాగున్నాయి. నాకేమిటి ఈ వేలు  ఇలా వంగిపోయింది అని ఆ చిటికినేలు మామూలుగా చేసుకోవడానికి ఇంచుమించు ఆయన తిరగని హాస్పిటల్ లేదు, చేయించుకొని వైద్యం లేదు. అలాగ తిరుగుతూ ఇంచుమించు జీవితాన్నంతా పూర్తి చేసుకున్నాడు, ఎంతో ఖర్చు పెట్టాడు, ఎన్నో చేశాడు. మొత్తం వాడి జీవితమే అయిపోయింది, ముసలోడు అయిపోయాడు.

అసలు వాడు భూమి మీదకి వచ్చింది వేలు  సరి చేసుకోవడానికి కాదు. వేలు ఎలా ఉంటే వాడికి ఏంటి? తిన్నగా ఉంటే ఏంటి? వాడికి కావలసింది జ్ఞానం, కానీ వేలు సరి చేసుకోవడం కాదు. ఎవరైనా తమ జీవితంలో ఒక లోపం ఉంటే ఆ లోపం సరిచేసుకోవడం కోసం పుట్టలేదు.

లోపానికి ఎన్నో కారణాలు ఉంటాయి అవి మీకెందుకు. మీరు ధ్యానం చేసారా? లేదా? అన్నది ముఖ్యం. ఆ ధ్యానం చేస్తూ జ్ఞానం సంపాదించారా? లేదా? అన్నది ముఖ్యం, అందుచేత జ్ఞానం మీద దృష్టి పెట్టండి.

అంతేకానీ వేలు సరి చేసుకోవడం కాదు, కాలు సరి చేసుకోవడం, ఏదో కన్ను సరి చేసుకోవడం, ఇవి కాదు. ఎలా ఉంటే మీకెందుకు? ధ్యానం చేయగలుగుతున్నారా? లేదా? అన్నది చూసుకోండి. కొంతమంది నల్లగా ఉన్నారని, కొంతమంది జుట్టు లేదని జుట్టు మొలిపించుకోవడానికి లక్షాలు ఖర్చు పెడతారు.

కొంతమంది తెల్లగా అవ్వడానికి, కొంతమంది లావుగా అవ్వడానికి, కొంతమంది సన్నగా అవ్వడానికి, ఎంత కష్టపడతారు రాత్రి పగులు, శ్రమిస్తారు. కానీ ఇంత శ్రమపడి ఈ శరీరాన్ని ఎలా తయారు చేసుకున్నా చివరికి ఆ శరీరం ఉండదు దాన్ని వదిలేస్తారు. ఈ వదిలే శరీరం కోసం అంత ఆరాటం ఎందుకు? మీకోసం ఆరాటపడండి, కారణం మీరు శరీరం కాదు, మీరు 'ఆత్మ'.

అంటే శరీరం మీదే కానీ మీరు కాదు, ఇది బాగా గుర్తుపెట్టుకోండి. మీరు చూడండి ఇక్కడ పెన్ ఉంది, ఇది నా పెన్ అంటారు, కానీ నేను అనరు. అలాగే చూడండి ఎవరైనా మిమ్మల్ని లెంప మీద గట్టిగా కొట్టారు అనుకోండి, లెంప బాగా వాచింది. అప్పుడు ఏమంటారు? నా లెంప వాచింది అంటారు, నేను వాచాను అనరు.

అంటే మీకు తెలియకుండానే మీ నోటితో మీరే ఒప్పుకుంటున్నారు. నా చెయ్యి కాలింది అంటారు, నేను కాలాను అనరు, చూసావా నా చెయ్యి కాలింది అని చూపిస్తారు. నా కాలు విరిగింది అంటారు కాని నేను విరిగాను అనరు.

అంటే ఈ శరీరము కాకుండా మీరు వేరే ఉన్నారు అన్నది మీకు

అర్థమవుతుంది.  అది ఎవరో కాదు శరీరంలో ఉన్న ఆత్మ,  అదే పత్రి గారు చెప్తున్నారు, అర్థం చేసుకోమంటున్నారు.

అందుచేత ఆ ఆత్మకి అంటే మీకు లాభం కలిగించేది జ్ఞానమే కానీ అంతకన్నా ఏమీ కాదు.  ఇది  ఎంత అర్థం చేసుకుంటే జ్ఞానం సంపాదించడానికి అంత ప్రయత్నిస్తారు. జన్మను మిగతా వాటికి వృధా చెయ్యరు.

అర్థం కాకపోతే అసలు మీరు జ్ఞానం కోసం ప్రయత్నించరు, ఎంతసేపు డబ్బు వెనకాలు పరిగెడతారు,  ఎంత డబ్బు సంపాదించాను, ఎంత ధనవంతుడి అయ్యాను, అందరికంటే బాగా సంపాదించానా? లేదా? ఈ గోలలో ఉంటారు.

అందుచేత  ధనం ఎక్కువ సంపాదించినవాడు గొప్పవాడు కాదు, జ్ఞానం ఎక్కువ సంపాదించినవాడు గొప్పవాడు.  పత్రి గారి పరిచయం అయ్యాక ఫస్ట్ నేను తెలుసుకున్నది ఇదే. ఆయన నువ్వు దేహం కాదు, నువ్వు ఆత్మవు అన్నారు. ముందు నేను నమ్మలేదు కానీ తర్వాత చాలా పుస్తకాలు చదివాను, ఆలోచించి అన్ని తెలుసుకుంటే పత్రి గారు  చెప్పింది  సత్యము అని నేను అర్థం చేసుకున్నాను.

అప్పటినుంచి నా లైఫ్ మొత్తం మారిపోయింది.  అంతకుముందు దేహం కోసం డబ్బు సంపాదించేవాడిని,  బాగా సంపాదిస్తూ మురిసిపోయే వాడిని. నా జన్మలో ఎక్కువ భాగం ధన సంపాదనకే ఉపయోగించాను. తర్వాత తెలిసింది నేను ఆత్మను అన్న విషయం. అప్పుడు ఆలోచించాను ఇంత డబ్బు సంపాదించానుకదా? ఇదంతా ఏమైనా నాకు లాభిస్తుందా? అంటే ఏమీ లాభించదు, అన్న విషయం తెలుసుకున్నాను.

ఎప్పుడైతే తెలుసుకున్నానో మరి అప్పుడు  ఇంతకాలం నా జీవితాన్ని వృధా చేశానే, అనవసరంగా నా జీవితం అంతా వృధా చేసుకున్నానే అని అనుకున్నాను.

అప్పుడు మొత్తం, నా వ్యాపార సంస్థలన్నీ మూసేసి, ఉన్నవి చాలు, నాకు ఏ లోటు లేదు అని పిల్లలకు కూడా ఇవ్వాల్సింది ఇచ్చి, మీ పాట్లు మీరు పడండి అని చెప్పాను. అప్పుడు నేను రాజ్యలక్ష్మి మేడం, ఇదే పని మీద సాధన చేస్తూ, పత్రి గారు చెప్పినట్టు ఆ పుస్తకాలు చదువుతూ ప్రచారం చేస్తున్నాము. మా శేష జీవితాన్ని పూర్తిగా జ్ఞాన సంపాదనకే కేటాయించు కున్నాము.

మేము వెంకటేశ్వర స్వామి మందిరం కట్టించాం. అక్కడే ధ్యాన మందిరం కట్టించి, ఈ లైబ్రరీ కూడా అక్కడే పెట్టాం. జ్ఞానవంతమైన, ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు  చదువుతూ ఉంటే ఎంతో జ్ఞానం పెరిగింది.

పత్రి గారు **"పంచింది పెంచబడుతుంది, దాచుకున్నది దోచుకో బడుతుంది"** అన్నారు. అంటే నా దగ్గర ఉన్నది ఏది పంచినా, ఆఖరికి జ్ఞానం అయినా కూడా పెరుగుతుంది అని తెలుసుకుని, అప్పటినుంచి నాకు కావలసింది జ్ఞానమే కాబట్టి దాన్ని పంచడం మొదలపెట్టాను. ఆ రోజు నుంచి నా జీవితాన్ని వృథా చేయకుండా జ్ఞాన సంపాదనకే ఉపయోగిస్తున్నాను.

మరి  రోజు, రోజుకి నా జ్ఞానం పెంచుకుంటూనే ఉన్నాను. మా మేడం కూడా  మెల్లి మెల్లిగా జ్ఞానాన్ని పెంచుకుంది. జ్ఞానం పెరగాలి అంటే సాధన, స్వాధ్యాయం, సాంగత్యం, సేవ చెయ్యాలి. అవే నేను చేస్తూ మా జన్మని ఉపయోగించుకుంటున్నాము.

## ::19::

## "ఆత్మజ్ఞాని అంతా బ్రహ్మం అనే భావంలోనే ఉంటాడు"

ఆత్మజ్ఞాని అంతా బ్రహ్మం అనే భావంలో ఉంటాడు. అంటే ఆత్మజ్ఞాని సృష్టిలో ఉన్నదంతా బ్రహ్మ అనే భావంతో ఉంటాడు. అదే వేదాల్లో కూడా చెప్పబడింది.

"సర్వం కల్విదం బ్రహ్మ " అంటే మొత్తం బ్రహ్మమయం, బ్రహ్మం తప్ప ఇంకోటి లేదు."

భగవద్గీతలో శ్రీకృష్ణుల వారు అర్జుమనకు తన విశ్వరూపం చూపించినప్పుడు అర్జునుడు చూడలేకపోతే దివ్య నేత్రం ఇచ్చి, చూడు అని చెప్పాడు.

అప్పుడు  సమస్తము ఆయనలోనే కనిపించాయి. అందరూ ఎవరినైతే దేవుళ్ళు అని అనుకుంటున్నారో ఆ దేవుళ్ళంతా ఆయనలోనే ఉన్నారు. సమస్త లోకాలు, సమస్త సృష్టి, మొత్తం సమస్త జీవరాశులు అన్నీ ఆయనలో ఉన్నాయి. అంటే అంతా ఆయనే అని అర్థం అవుతుంది.

అలాగే ఈశావాశ్య ఉపనిషత్తులో కూడ ఇదే చెప్పబడింది.

**శ్లో॥ ఈశావాశ్య మిదం సత్యం యత్కించ జగత్యాం జగత్.**
**తేన త్యక్తేన భుంజిధా మాగ్రుద: కస్య సిద్దనం. (81 - 97)**

తా:- అఖిల బ్రహ్మాండం లోని జడ, చైతన్య స్వరూపా లన్ని ఈశ్వరునిచే వ్యాపించి ఉన్నాయి. అందుచేత అంతా పరబ్రహ్మ కాబట్టి ఎవరికి ఏది లభించినా, ఉన్నా అది ఈశ్వరునిదేనని, ఈశ్వరుని నుంచి లభించిందని తెలుసుకోవాలి.

ఇలా ఉపనిషత్తులో కానీ, వేదాల్లో కానీ, భగవద్గీతలో కానీ, వశిష్టుల వారు గాని అంతా ఒకటే చెప్తున్నారు.  దీన్ని బట్టి మీరు అర్థం చేసుకోవాల్సింది ఆ రకంగా మీరు భావిస్తున్నారా? జీవిస్తున్నారా? అన్నది చూసుకోవాలి.

కాని లోకంలో సామాన్యులు... అంతా వేరు వేరు అనుకుంటున్నారు. కానీ అంతా భగవత్ స్వరూపమే, సమస్తము అంటే మానవులే కాదు సమస్త జీవ రాశులు, జంతువులు, మేకలు, కోళ్ళు, చేపలు, జలచరాలు ఏవి అయినా సరే అన్నీ ఒక్కటే!

అందుచేత ఆ భావంతో మీరు ఉన్నారా? లేదా? కనీసం కొంత ఉన్నా, మీరు కొంత జ్ఞానవంతులు. అసలు ఏమీ లేకపోతే అంటే ఆ జంతువులు వేరు, నేను వేరు అవి నా కోసమే ఉన్నాయి, నేను తినడానికే ఉన్నాయి, నేను ఆనందపడటానికే ఉన్నాయి, తినకపోతే జీవితం దండగ అనుకుంటే మీరు పూర్తి అజ్ఞానంలో ఉన్నట్లు.

అంతే కాదు వాడిది ఆ కులము, వీడిది ఈ కులము అనుకుంటూ, మీకు ఎవరైనా ఎదురైతే, కుల ప్రస్తావన తీసుకొస్తే, మీరు అజ్ఞానంలో ఉన్నట్టే లెక్క. సాధారణంగా ప్రతి ఒక్కరికి ఇది అలవాటు. ఎవరైనా కనబడితే మీ కులం ఏమిటి? అంటారు. ఆలోచించండి! ఏం చేసుకుంటారు కులాన్ని, అందరిదీ ఒక్కటే కులం మానవ కులం.

సృష్టిలో ఉన్నటువంటి అనేక తెగలులో మానవ తెగ ఒకటి, ఆ రకమైన భావంలో మీరు ఉండగలిగితే నిజంగా మీరు గొప్ప జ్ఞాని.


మీరు చూడండి, కొంతమంది కాషాయాలు ధరిస్తారు. ఇంకా కొంతమంది జడలు వేసుకుంటారు, ముడులు వేసుకుంటారు. ఇంకా కొంతమంది తమకు నచ్చిన దేవుడి యొక్క లాకెట్లు వేసుకుంటారు, ఉంగరాలు పెట్టుకుంటారు, కడియాలు ధరిస్తారు. ఒక్కొక్కళ్ళకి ఒక్కో దేవుడు అంటే ఇష్టం అంటే వీళ్ళ ఉద్దేశం వాళ్ళు వేరు, మేము వేరు, నా వాళ్ళు వేరు, ఇతరులు వేరు అని వ్యక్తం చేస్తున్నారు, ఇది అజ్ఞానం.

అందుకే పత్రి గారు ఏమంటారంటే ప్రత్యేకతలు చూపించద్దు అంటాడు. నువ్వేమీ ప్రత్యేకమైన వాడు కాదు, ప్రత్యేకమైన మతానికి, ప్రత్యేకమైన

కులానికి, ప్రత్యేకమైన కుటుంబానికి చెందినవాడు కాదు, అంతా ఒకటే, అంతా పరబ్రహ్మమే అని వశిష్టుల వారు చెప్పిన విషయాన్నే ఆచరణలో చూపించమంటారు.

ఆయన చాలామంది చేతికి కంకణాలు, ఉంగరాలు ఇటువంటివి ఉంటే, దగ్గరుండి ఆయన తీయించేసే వారు కూడా. నాయనా ఇంకా అజ్ఞానంలో ఉంటావా? కాస్త అజ్ఞానంలో నుంచి బయటపడు, అంతా ఒకటే అనే విషయం తెలుసుకో అని చెప్పి ఆయన స్పష్టంగా చెప్పారు.

అందుచేత ఆత్మజ్ఞానం సంపాదించుకుంటే అంతా ఒక్కటే అన్న భావంలోకి వస్తారు.



## ధ్యానం చేసే పద్ధతి
## శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

## ::20::

## “ఆత్మజ్ఞాని తాను మానవానుభవాలు పొందడానికి వచ్చిన దైవాన్ని అని భావించి దైవం లాగానే ఉంటాడు”.

చాలామంది దేవుడిని ప్రత్యక్షం చేసుకోవాలనుకుంటారు. ఎన్నెన్నో చేస్తారు కానీ సమస్తము ఒకటే, అన్న భావంలోకి వచ్చి ఏ ప్రత్యేకతలు లేకుండా మీరు జీవిస్తూ ఉంటే నెమ్మది నెమ్మదిగా “జీవ బ్రహ్మైక్యం” పొందుతారు.

చాలామంది ఉద్దేశం జీవుడు వేరు, బ్రహ్మ వేరు అనేటువంటి భావం. కానీ మీ జ్ఞానం పరాకాష్టకు చేరితే అంటే జీవుడు వేరు కాదు నేను వేరు కాదు, ఇద్దరు ఒకటే అనే విషయం తెలుసుకుంటారు. దానినే జీవ బ్రహ్మైక్యం అంటారు.

జీవుడు వెళ్ళి బ్రహ్మలో ఐక్యం అవ్వడం కాదు. జీవుడు, బ్రహ్మము ఇద్దరు ఒకటే అని తెలుసుకోవడమే “జీవ బ్రహ్మైక్యం”. గుర్తుపెట్టుకోండి మీరు ఈ సత్యాన్ని తెలుసుకుంటే చాలు, మీరు బ్రహ్మలో ఐక్యమైనట్టే.

ఈశావాశ్య ఉపనిషత్తులో

**ఓం పూర్ణ మద: పూర్ణమిదం పూర్ణత్ పూర్ణముదచ్యతే**

**పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవ వశిష్యతే**

ఆ పరబ్రహ్మము పూర్ణమే. అందులోనుంచి విడువడినటువంటి ఈ ఆత్మ అంటే ఈ జీవాత్మ ఇది పూర్ణమే. అంటే అది, ఇది ఒకటే. ఎప్పుడయితే ఈ జీవాత్మ జ్ఞానాన్ని సంపాదించుకొని పూర్ణ స్థితికి చేరుకుంటుందో అది కూడా పరమాత్మగా విలసిల్లుతుంది పరమాత్మ అయిపోతుంది అని చెప్పి చెప్పడం జరిగింది.

ఆ పని ఇప్పుడు మీరు చేయాలి, జ్ఞానాన్ని సంపాదించుకోవాలి, జ్ఞానవంతులు కావాలి. దైవ స్థితి సంపాదించుకోవాలి.

తెలుసుకోండి మీరంతా దేవుళ్ళే! మానవ అనుభవాలు పొందడానికి భూమి మీదకి వచ్చిన వారు. పత్రిగారు నువ్వు ఎంత మానవుడని అనుకున్నా నువ్వు దైవమే అని చెప్పారు. నువ్వు ఒప్పుకో ఒప్పుకోకపో! నీకు తెలియని, తెలియకపోని నువ్వు దైవమే. నువ్వు మానవ అనుభవాలు పొందటానికి వచ్చిన పై వానివి. ఐదు రకాల ఇంద్రియాలు మనకు ఇవ్వబడ్డాయి. ఈ ఇంద్రియాలతో అంటే కళ్ళతో ఈ ప్రాపంచికమైనటువంటి దృశ్యాలు ప్రత్యక్షంగా పొందే అనుభూతి వేరు, శరీరం లేకపోతే ఆ అనుభూతి ఎక్కడి నుంచి వస్తుంది? శరీరం ఉంది కాబట్టే ఉగ్గాని బజ్జీ మనం తినగలుగుతాం, నీకు శరీరం లేకపోతే ఆ మిరపకాయ బజ్జీ ఎలా తింటావ్, ఉగ్గాని ఎలా తింటావ్, ఆ రుచి ఎలా తెలుస్తుంది? జిలేబి తింటున్నారు, వంకాయ కూర తింటున్నారు, ఎన్ని రుచులు పైకి వెళ్ళాక ఏముంటాయి రుచులు.

అందుచేత ఇది తెలుసుకుంటూ ఈ ప్రపంచంలో ఉన్నటువంటి ఈ రుచుల్ని, ఈ అందాలని, ఈ ధ్వనుల్ని, ఈ సంగీతాన్ని ఇన్నీ ఆస్వాదిస్తున్నారు, అనుభవిస్తున్నారు.

జీవితంలో అనుభవించవలసినవి ఎన్ని ఉన్నాయి? సంసారం ఎంత మధురంగా ఉంటుది. ఆ భర్త పోయినవాడు, ఆ భార్య పోయినవాడు, ఆ పిల్లలు లేని వాళ్ళు, పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. దైవాలైనటువంటి మీరు ఈ అనుభవాలు పొందడానికే భూమి మీద శరీరం ధరించారు, ఆ శరీరం ద్వారా అనుభవాలు పొందుతున్నారు.

అందుకే పత్రిగారు హిమాయాలకి వెళ్ళిపో అనరు, సన్యాసం తీసుకో అనరు, "సంసారంలోనే నిర్వాణం అని చెప్పారు".

అందుచేత ఆ అనుభవాలను పొందుతూ, దైవ స్థితి సంపాదించుకుని, దైవంలా జీవించాలి.

## ::21::

## “ఆత్మజ్ఞాని ధ్యానం ద్వారా తనలో ఉన్న చెడు తొలగించుకుంటూ మంచినే పొందుతాడు.”

పత్రిగారిని ఇంటర్వ్యూ చేస్తున్నపుడు ఆయన ఎన్నో విషయాలు చెప్పడం జరిగింది. ఆయన చెప్పిన విషయాలు, నోట్ చేసుకుని ప్రతిదీ ఆచరిస్తున్నామా? లేదా? అన్నది చూసుకుని ఆచరించే ప్రయత్నం చేయాలి. ఆచరిస్తుంటే పర్వాలేదు, లేకపోతే మటుకు ఆచరించే ప్రయత్నం చేయాలి. ఆత్మజ్ఞానం పొందిన వారి ప్రవర్తన ఎలా ఉంటుంది అన్నదే ఆయన సందేశం, ఇది చాలా అవసరము, చాలా ముఖ్యం.

ప్రతి ఒక్కళ్ళ కూడా ఏమి చేసినా, ఎన్ని చేసినా, ఆత్మజ్ఞానం కొద్దిగా అయినా సంపాదించుకోకపోతే ఈ జన్మ వృథా చేసినట్టు. అంతేకాదు ఎంత సాధన చేసినా, ఆ సాధన అంతా వృధా చేసుకున్నట్టే. నాకు పొద్దున్న అమెరికా నుంచి ఒక ఆవిడ ఫోన్ చేసి ఆవిడ కొన్ని అనుభవాలు చెప్తూ ధ్యానంలో ఆవిడకి వచ్చేటువంటి అనుభవాలు, ఇంకా కొన్ని విషయాలు ఆవిడ చెప్పడం జరిగింది.

నేను ఒకటే చెప్పాను ఎన్ని అనుభవాలు వచ్చినా, నీ శరీరంలో ఏం జరుగుతున్నా నొప్పులు వచ్చినా, లేకపోతే ఏ మూడో కన్ను, లేకపోతే సూక్ష్మ శరీర యానమో, లేకపోతే మాస్టర్స్ తో మాట్లాడడమో ఇలాంటివన్నీ వచ్చినా అదేం పెద్ద గొప్ప విషయం కాదు. అసలు ధ్యానం చేస్తూ ఉంటే ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సింది మీలో మార్పు వచ్చిందా? లేదా? అన్నది చూసుకోవాలి. అంటే మీలో ఎన్నో చెడులు ఉంటాయి.

చెడు పనులు ఉంటాయి, చెడు లక్షణాలు, చెడు గుణాలు, చెడు అలవాట్లు, చెడు వ్యసనాలు, చెడు ఆలోచనలు ఇలా చాలా రకాల చెడులు ఉంటాయి. ఇవి ఏమైనా కొన్నైనా పోయాయా? అన్న దాని మీద ఎక్కువ

దృష్టి పెట్టాలి. మంచి రావడం మాట దేవుడు ఏరుగు, ముందు మీలో చెడు పోవాలి.

మీరు అబద్ధాలు ఆడుతున్నారా? లేదా? అధర్మంగా ప్రవర్తిస్తున్నారా?, అన్యాయంగా, అక్రమంగా, జీవిస్తున్నారా? లేకపోతే ద్వేషిస్తున్నారా? అసూయ పడుతున్నారా? లేదా? ఒకళ్ళ మీద ఇష్టము, ఇంకొకళ్ళ మీద అయిష్టము ఇలా ఏమైనా మీలో ఉన్నాయా? అన్నది చూసుకోవాలి.

ఆ విషయాల్లో మార్పు వస్తూ ఉంటే నిజంగా ధ్యానంలో మీరు బాగా ఎదుగుతున్నట్టే. పత్రి గారు ఓ సందర్భంగా చెప్పారు ధ్యానంలో మీరు బాగా ఎదిగారా? లేదా? అని తెలుసుకోవాలి. అంటే ఇంతకుముందుకి ఇప్పటికి ఏదైనా మార్పు వచ్చిందా? లేదా? అన్నది చూసుకోమన్నారు.

ఇంతకు ముందు ఎవరి కోసం ఏమి చేయలేదు, మీకోసం, మీ కుటుంబం కోసం చేసుకున్నారు. ఇప్పుడు అందరి కోసం, మీరు ఎంతో కొంత కృషి చేస్తున్నారు, పాటుపడుతున్నారు. ఇదివరకు లోక కళ్యాణకరమైన కార్యక్రమాల కోసం ధనం కాని ఏది వేచ్చించ లేదు, కాని ఇప్పుడు వెచ్చిస్తున్నారు.

అసలు ఇంతకుముందుకి ఇప్పటికీ మార్పు వస్తూ ఉంటే కచ్చితంగా మీరు ధ్యానం ద్వారా మంచి ఫలితాలు పొందుతున్నట్టు, ఎదుగుతున్నట్టు. ఈ మార్పులవల్లే, మీలో జ్ఞానం కలుగుతూ ఉంటుంది. మీరు కచ్చితంగా ఆ స్థాయిలో ప్రవర్తించకపోయినా, కొంతైనా ప్రవర్తిస్తూంటే, కొంతైనా మార్పు వస్తున్నట్టే! ఇదివరకు రోజూ అబద్ధాలు ఆడేవారు, ఇప్పుడు ఆడట్లేదు. ఇదివరకు ఆశపడేవారు ఇప్పుడు ఏ రకమైన ఆశ లేదు. అలాగే ఇతరుల మీద అసూయ పడేవారు, ఇప్పుడు లేదు.

ఇలాగ ఒక్కొక్కటి, ఒక్కొక్కటి చూసుకోవాలి. మీరు మాట్లాడే విధానం ఎలా ఉంది, గొప్పల కోసం మాట్లాడకూడనివి మాట్లాడుతున్నారా? ఇంకా

గొప్పలు చెప్పుకుంటున్నారా? లేదా? గొప్పలు మానేసి ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలి. అలాగే లోపల ఒకటి వుంటే బయటకి ఇంకోటి చెప్పకూడదు.

అలా చిన్న పిల్లల స్థితి మీకు రావాలి.

అలా మిమ్మల్ని మీరు చెక్ చేసుకోవాలి. మెల్లి, మెల్లిగా మీలో అటువంటి దుర్లలక్షణాలు, చెడు లక్షణాలు, ఉండకూడని లక్షణాలు తొలుగుతున్నాయా? లేదా? చూసుకోవాలి.

అలా మీలో చెడు తొలగించుకోగలిగితే కచ్చితంగా మీరు ధ్యానంలో మంచి ఫలితాలు పొందుతున్నట్టు, అదే ప్రతి ఒక్కరు పరీక్షించుకోవాలి.

అసలు ముందు మీలో చెడు తొలగిన తర్వాతే ఆత్మజ్ఞానం పొందుతారు అని గుర్తుపెట్టుకోండి. ఆత్మజ్ఞానం అబ్బుతూ ఉంది అంటే, మీలో దైవ లక్షణాలు ప్రవేశిస్తున్నాయని లెక్క. ఏది ఏమైనా మీలో చెడు పోతే గాని జ్ఞానం కలగదు. అటువంటి స్థితి రావాలంటే ధ్యానం చెయ్యాలి.

చూడండి భీమవరంలో మూడు రోజుల క్లాసులో ధ్యానం చేసినప్పుడు మొదట, మనసు నిశ్చలమవుతుంది. ఇంకా ఇంకా చేస్తూ ఉంటే ఈ నిశ్చలమైన మనసు నిర్మలం అవుతుంది  అంటే శుద్ధి అవుతుంది, పవిత్రంగా మారుతుంది.

మనసు శుద్ధి చేసుకుంటే బుద్ధి వికసిస్తది.  అయినా కూడా సాధన మానకుండా తీవ్రాతి తీవ్రంగా నెలల పాటు, సంవత్సరాల పాటు, కొనసాగిస్తూ ఉంటే మెల్లి మెల్లిగా శుద్ధి అయిన, మనసు శూన్యం అవుతూ ఉంటుంది.

మనసు శూన్యం అయ్యే కొద్ది మీలో జ్ఞానం ఉదయిస్తూ ఉంటుంది. అలా మనసు శూన్యం అయ్యే కొద్ది అజ్ఞానం పోతూ జ్ఞానం ఉదయిస్తూ ఉంటుంది.  మనసు ఎంత శూన్యం అయితే మీ జ్ఞానం అంత వికసిస్తుంది, ఈ స్థితికి రాగానే మీలో చెడులన్నీ పూర్తిగా తొలగిపోతాయి. అప్పుడు మంచే చేస్తారు.

## ::22::

## “ఆత్మజ్ఞానం పొందినవారు, అంతా నేనే... నేనే అంతా... అనే భావం కలిగి ఉంటాడు.

ఆత్మజ్ఞానం కలిగినవారు అంతా నేనే... నేనే అంతా అనే భావం కలిగి ఉంటారు. ఆత్మ అంటే సాక్షాత్తు భగవంతుడు. ఈ సృష్టిలో సమస్తము ఆయన నుంచే ఉద్భవించాయి, మొదట ఆయన నుంచి పంచ భూతాలు ఏర్పడ్డాయి. పంచభూతాలలో ఈ 84 లక్షల రకాల జీవరాశులు, వృక్ష జాతి, క్రిమి కీటక జాతి, పక్షి జాతి, జంతు జాతి, మానవ జాతి సృష్టించబడ్డాయి. ఒక్కొక్క జాతిలో కోటాను కోట్ల రకాలు ఉంటాయి.

అలా 84 లక్షల రకాలు దేని నుంచి ఏర్పడ్డాయి అంటే పంచ భూతాలు, మరి ఈ పంచభూతాలు ఎక్కడి నుంచి వచ్చాయి. అంటే ఆ భగవంతుని నుంచే వచ్చాయి, అంటే ఆత్మ నుంచే ఉద్భవించాయి. సూక్ష్మాతి సూక్ష్మమైన ఆత్మ ముందు ఆకాశంగా పరివర్తన చెందింది. ఆకాశం నుంచి వాయువుగా పరివర్తన చెందింది, అంటే ఘనీభవించింది. అలా వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి భూమి ఏర్పడ్డాయి. వీటన్నిటి కలయికతో ఇవన్నీ సృష్టించబడ్డాయి.

అందుచేత అంతా ఆయనే, అంతా భగవంతుడే. ఆ భగవంతుడే అంటే ఆ ఆత్మే మనమని తెలుసుకున్నాం అదే జ్ఞానం. ఆత్మజ్ఞానం పొందడం అంటే “నేనే భగవంతుడిని” అని తెలుసుకోవడం. అంటే “అహం బ్రహ్మాస్మి” అని వేదాల్లో చెప్పబడింది. అలాగే ఇంకో వాక్యం “ తత్వ మసి ” అంటే అది కూడా నేనే, అలాగే అంతా నేనే, “సర్వం ఖల్విదం బ్రహ్మ” అని తెలుసుకుంటారు, అర్థం చేసుకుంటారు.

చూడండి ఆభరణాలు వేరైనా, బంగారం ఒక్కటే, అన్ని బంగారం నుంచే ఏర్పడ్డాయి. ఆకారాలు వేరు, పేర్లు వేరు, ప్రయోజనాలు వేరు. కానీ

బంగారం అంటారు. వీటిన్నిటిని కరిగిస్తే వచ్చేది బంగారమే.

అలాగే కుండలు వేరైనా మట్టి ఒక్కటే, ఎన్నో రకాల కుండలు ఉంటాయి. ఒకోటి ఒకో రకంగా పనిచేస్తాయి, కానీ అన్ని మట్టి నుంచే ఏర్పడ్డాయి.

వస్త్రాలు వేరైనా నూలు ఒకటే అన్నట్లుగా మానవ రూపాలు వేరైనా అంతా ఒకటే! అలాగే జంతువుల రూపం ఒక రకంగా ఉంటుంది, పక్షుల రూపాలు ఓరకంగా ఉంటాయి, క్రిమి కీటకాల రూపాలు ఇంకో రకంగా ఉంటాయి. అలా రూపాలు వేరైనా అన్నీ ఒకటే, ఒకే భగవంతుడి నుంచి ఏర్పడ్డాయి అన్నది ఆత్మజ్ఞాని అర్థం చేసుకుంటాడు. అప్పుడు అన్ని నా నుంచి ఏర్పడినట్లే అంటే అన్నీ నేనే, అంతా నేనే అన్నది అర్థమవుతుంది.

ఇది అర్థమైనప్పుడు ప్రవర్తన మారిపోతుంది! నడవడిక, చేతలు, మాటలు అంతకుముందుకి ఇప్పటికీ అన్నీ మారిపోతాయి. అంతకు ముందు అన్నీ వేరు వేరు అన్న భావంతో ప్రవర్తించేవారు, జీవించేవారు, ఆత్మజ్ఞానం పొందడం వల్ల అంతా ఒకటే, అన్నీ ఒకటే అన్నది అర్థం చేసుకుంటారు. అప్పుడు ప్రవర్తన మారిపోతుంది. అందరూ నేను ఒకటే అనే భావంతో జీవిస్తారు. అంతా ఒకటే అన్నది అర్థం అయినపుడు రాగద్వేషాలు ఉండవు.

రాగద్వేషాలు అంటే కొంతమంది మీద, కొన్నిటి మీద అనురాగము, కొన్నిటి మీద ద్వేషము వుండటం. చాలామందికి తమ కుటుంబము, తమ వారు అంటే అనురాగము, ఇతర కుటుంబాలు అంటే ద్వేషము. తమ కులము అంటే అనురాగము, ఇతర కులాలు అంటే ద్వేషము. తమ మతము అంటే అనురాగము అంటే ఇష్టం, ఇతర మతాలు అంటే ద్వేషం. తమ దేశం అంటే అనురాగము, ఇతర దేశాలు అంటే ద్వేషములాంటివి వుండవు.

ఆత్మజ్ఞాని రాముడు ఒక్కడే కాదు. రావణాసురుడు కూడా దేవుడు అని తెలుసుకుంటాడు, రాముడు జ్ఞాని అయ్యాడు. కాబట్టి దేవుడిలా

ప్రవర్తించాడు.

అందుచేత అంతా తానైనప్పుడు ఎవరిని ద్వేషించినా తనని తాను ద్వేషించుకున్నట్టు భావిస్తూ ఉంటారు. అందుచేత పరాయివాడని, నావాడని తేడాలు ఉండవు, ఇలా ఉన్నప్పుడు ఎవరిని బాధించరు, అవమానించరు, హింసించరు, మోసగించరు, దోచుకోరు, హేలన చేయరు, ఏమి చేస్తున్నా వీటిలో తనను తాను చేసుకున్నట్లు భావిస్తారు.

అంతా నేనే అన్నది అర్థం చేసుకుంటే ఇతరుల కంటే అధికుడు కావాలని ఆరాటం ఉండదు, ఆధిపత్యం కోసం ప్రయత్నించరు.

అందుకే పత్రి గారు ఏమంటారంటే అందరికీ 100 మార్కులు రావాలి అని అనుకోవాలంటారు, అందరూ ఫస్ట్ లో పాస్ అవ్వాలి అని అనుకోవాలంటారు, అందరూ ఒక్కటే కాబట్టి.

అందుచేత ఆత్మజ్ఞాని మానవులే కాదు, జంతువులే కాదు, సమస్త జీవరాశి తానే అని చెప్పి తెలుసుకుంటాడు.



# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించకముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం?- రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) వశిష్ఠుల వారి సందేశాలు- రూ.70/-
28) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
29) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
30) జ్ఞాన జ్యోతి - రూ.70/-
31) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
32) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
33) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
34) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
35) బుద్ధుని సందేశాలు - రూ.70/-
36) భూతదయే దైవత్వం - రూ.70/-
37) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
38) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
39) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
40) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
41) మానవునిలోని చెడు -రూ.70/-
42) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
43) చివటం అమ్మవారి సందేశాలు - రూ.70/-
44) మోక్షం అంటే? - రూ.70/-
45) కబీరు సందేశాలు-1 -రూ.70/-
46) మనసు-1 - రూ.70/-
47) మనసు-2 - రూ.70/-
48) కబీరు సందేశాలు-2 -రూ.60/-
49) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
50) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
51) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
52) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
53) అతీంద్రియ శక్తులు - రూ.60/-
54) ఆలోచించండి - రూ.60/-
55) నిర్వాణ మార్గం - రూ.60/-
56) ధ్యానులకు సూచనలు - రూ.60/-
57) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
58) మమకారం - రూ.60/-
59) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-1 - రూ.60/-
60) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-2 - రూ.50/-
61) మాస్టర్‌గా ఎదగాలంటే? -రూ.50/-
62) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
63) సంకల్పమంటే? - రూ.50/-
64) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
65) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
66) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
67) అరిహంత్ - రూ.50/-
68) బుద్ధి వికసించిన వారి ప్రవర్తన - రూ.50/-
69) భార్యభర్తలు గొడవ పడకూడదంటే - రూ.40/-
70) విదురుని సందేశాలు -రూ.40/-
71) మూడురకాల జీవితాలు -రూ.40/-
72) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
73) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
74) బ్రహ్మం అంటే? -రూ.40/-
75) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
76) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
77) మహాత్ముల సందేశాలు - రూ.40/-
78) సత్యం - రూ.40/-
79) చక్రాలు - రూ.40/-
80) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
81) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
82) మౌన ధ్యానం - రూ.40/-
83) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
84) శాకాహారమే మానవాహారం - రూ.15/-
85) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



- “సమస్యలకి కాస్త ప్రాముఖ్యం తగ్గించి ఆత్మకు ప్రాముఖ్యం పెంచితే మెల్లిమెల్లిగా సమస్యలన్నీ అధిగమించగలుగుతారు”
- లోకంలో చాలామంది ధనానికి ప్రాముఖ్యం ఇస్తారు, కానీ జ్ఞానం గురించి చాలామందికి తెలీదు. కాని ధనం కంటే, జ్ఞానం ఎంతో గొప్పది.
- దేహానికి ప్రాముఖ్యం తగ్గిస్తే ఆత్మకు ప్రాముఖ్యం పెంచుకోవచ్చు.
- ఆత్మజ్ఞానం పొందినవారు విమర్శలు పట్టించుకోరు. వాటికి ప్రతిస్పందించరు.
- “మానవుడు ఏమీ పట్టుకెళ్లకుండా ఉత్త చేతులతో వెళ్ళిపోతున్నాడు.”
- “ధ్యాన సాధనా మార్గంలో ఉంటే, వారికి తెలియకుండానే మెల్లి మెల్లిగా జ్ఞానం పెరుగుతూ ఉంటుంది.”
- “ఆత్మజ్ఞానికి నాది, నీది, ఇతరులది అన్న భావం ఉండదు”
- “ఆత్మజ్ఞానం పొందిన వారు దేనిని వృధా చేయరు”
- “ఆత్మజ్ఞానులకు చిత్తం నిశ్చలంగా, నిర్వికారంగా ఉంటుంది”
- “ఆత్మజ్ఞానిలో మెల్లిమెల్లిగా దైవ లక్షణాలు పెరుగుతూ ఉంటాయి.”

**- బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావు**

రూ.70/-

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|